# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 13 ఏప్రిల్ 2025 8 పేజీలు


# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఉపసంహరించాల్సిందే...

**కార్పొరేట్‌లకు దోచిపెట్టేందుకే ఈ బిల్లు : గుంటూరు నిరసన ప్రదర్శనలో సీపీఐ నారాయణ**

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** రాజ్యాంగ ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ధ్వజమెత్తారు. ఈ దేశం ఒక కులానికో, మతానికో సంబంధించింది కాదని అన్నారు. వివిధ మతాలు, కులాలు, సంస్కృతుల సమ్మేళనమే సమాఖ్య భారత దేశమని రాజ్యాంగం చెబుతుంటే, ఆ రాజ్యాంగాన్నే మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా చేసిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గుంటూరులో శనివారం భారీ నిరసన ప్రదర్శన చేశారు. మల్లయ్య లింగంభవన్ నుంచి పాతబస్టాండ్ మీదుగా మాయా బజార్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం అక్కడ బిల్లు జీఓ కాపీలు దగ్ధం చేశారు. బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శన ఆధ్యాంతం పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రమాదకర ధోరణి నెలకొందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కసారి కూడా బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై పోరాటం సాగించని ఆర్ఎస్ఎస్, బీజేపీ వారు నేడు అప్పన్నంగా కుర్చీలో కూర్చుని -మిగతా 2 లో ...

# అంధకారంలో దేశభవిష్యత్

**మచిలీపట్నంలో సీపీఐ ఆందోళన**

**విశాలాంధ్ర-మచిలీపట్నం :** లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకై అందరం నడుం బిగించాలని సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా స్థానిక రేవతి హాల్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూ నాయకులు ప్రజలను చైతన్య పరుస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం బిజెపి పరిపాలనలో మతతత్వ పోకడ భాగంగా ఎక్కువైపోయి అనేక అనర్ధాలకు దారితీస్తుందని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నియమ నిబంధనలను -మిగతా 2 లో ...

**వక్ఫ్ చట్ట సవరణ బిల్లు**

# రాజ్యాంగ విరుద్ధం

**సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ**

**విశాలాంధ్ర మాచర్ల :** మైనార్టీలకు నష్టం చేకూర్చే పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన ఏరియా కమిటీ సమావే శానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారుతి వరప్రసాదరావు మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమన్నారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా ప్రధాని మోడీ పాలన సాగుతుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం సంస్కరణల పేరిట చట్ట సవరణలు తప్పదంటూ ప్రజలకు మాయ మాటలు చెబుతూ -మిగతా 2 లో ...

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**మంత్రి కొల్లు రవీంద్ర**

**విశాలాంధ్ర-గూడూరు:** వేసవిలో తాగునీటి సమస్యల లేకుండా ముందస్తున్న చర్యలు తీసుకుంటున్నామని, సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా నిర్మించిన ట్యాంకులను, ఏరేటరు, హైడ్రాలిక్ ఫ్లోలేటర్, పంపు హౌస్లను పరిశీలించి అక్కడ ఉన్న నీటిని క్లోరినేషన్ సరిగా చేశారా లేదా అని స్వయంగా సీసాలోకి నీటిని తీసుకొని టెస్ట్ ట్యూబ్‌లో వేసి మంత్రి కొల్లు రవీంద్ర ప్రరిశీలించారు. గూడూరు మండలం తరకటూరులోని సమ్మర్ స్టోరేజ్ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

## అంధకారంలో దేశభవిష్యత్

పాటించకుండా మతతత్వ ద్వారా దేశ అభివృద్ధిని అంధకారంలోనికి నెట్టు వేయబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ కూడా మోదీ భజన చేయడం చూస్తే రానున్న రోజుల్లో రాష్ట్రానికి దౌర్భాగ్యమైన స్థితికి దిగజారుతుందని ఆయన అన్నారు. సీపీఐ సీనియర్ నాయకురాలు దేవాభక్తుని నిర్మల మాట్లాడుతూ మోదీ అనాలోచనలతో దేశ అభివృద్ధిలో వెనకబడిపోయిందని, బీజేపీకి మద్దతిస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూడా రాష్ట్ర అభివృద్ధి శూన్యంగా కనబడుతుందని ఆమె అన్నారు. 2014 నుండి నేటి వరకు మోదీ చేసిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు అందిస్తామని మాట ఇచ్చి తప్పారని ఆమె వెల్లడించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ముఖ్యం కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, సీపీఐ నాయకులు ఎర్రంశెట్టి ఈశ్వరరావు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, ఓడుగు నాగ ఫణీంద్ర, ఓడుగు లక్ష్మీ దుర్గ, దుర్గారావు, తురక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

కుట్రపూరిత రాజకీయాలకు ప్రధాని మోదీ తెరతీస్తున్నాడన్నారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుతో మైనార్టీలకు తీరని నష్టం చేకూరుతుందన్నారు. దీని ప్రభావం కేవలం మైనార్టీలపైనే కాదని రానున్న రోజుల్లో హిందువులు, క్రైస్తవుల లక్షల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడా కార్పొరేట్ దిగ్గజాలైన అంబానీ, ఆదానిలకు దోచి పెట్టేందుకు ప్రధాని మోదీ కుట్రపూరితంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. రాజ్యాంగ ఆదేశ సూత్రాలను మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. మోదీ పాలనతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని, మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు దేశ ప్రజలంతా ఏకం కావాలని ఆయన కోరారు. అనంతరం చట్ట సవరణ బిల్లులను పార్టీ కార్యాలయం ఆవరణలో దగ్ధం చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మాచర్ల, రెంటచింతల, దుర్గి, కారంపూడి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కేతావత్ రంగనాయకులు, కాలా శివయ్య, షేక్ సైదా, నర్రా రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో పల్నాడు విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర- మాచర్ల :** ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పలనాడు, ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో డివిజన్, పట్టణ ప్రథమ స్థానాన్ని సాధించినట్టు కళాశాలల సెక్రెటరీ కరస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి తెలిపారు. నాగూర్ వల్లి మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థిని మునుమల్లి భానుమతి సీనియర్ ఇంటర్ ఎం.పీ.సీ లో మునుపల్లి 987 మార్కులతో డివిజన్ స్థాయిలో, పట్టణ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించినట్టు తెలిపారు. రాచూరి జలీల్ కు 977, రాళ్లపల్లి స్వాతి 976 మార్కులు వచ్చాయన్నారు. ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థిని సయ్యద్ నాజియా పర్వీన్ 968, జీ.వీ.ఎల్.సాహితి 965, జి. ప్రవీణ్ 965 మార్కులు పొందినట్లు తెలియజేశారు. సీనియర్ ఇంటర్ బై.పీ.సీ విభాగంలో పీ.మోషే 939, జి.హారిక 928, షేక్ వాహిదా 923 మార్కులతో ప్రభంజనం సృష్టించారన్నారు.సీనియర్ ఇంటర్ సీ.ఈ.సీ ఫలితాలలో జె. నాగ దుర్గ 903 మార్కులతో పట్టణంలో ద్వితీయ ర్యాంకు తోపాటు, ప్రతిభా జూనియర్ కాలేజీ విద్యార్థులు 16 మంది 900 మార్కులకు పైగా సాధించారని ఆయన తెలిపారు.ఉత్తమ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులను కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ అభినందించారు. ఉత్తమ ఫలితాల సాధనలో తమకు సహకరించిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్స్ నూతలపాటి శివ భాస్కర్ , మర్రి వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాల సాధనలో, కళాశాల విజయంలో భాగమైన అందరికీ కళాశాల డైరెక్టర్లు ఇరువంటి ఆంజనేయ శాస్త్రి, షేక్ మస్తాన్ వలి, కరస్పాండెంట్ నాగూర్ వలి అభినందించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఉపసంహరించాల్సిందే...

దేశాన్ని ఏలుతున్నారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టులతో పాటు ఎంతో మంది ముస్లింలు అశువులు బాసారని గుర్తుచేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు ముస్లింల సమస్య కాదని, అన్ని వర్గాల ఆస్తులను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చర్య అని మండిపడ్డారు. కార్పొరేట్లకు అటవీ భూములు, వక్ఫ్ భూములు దోచిపెట్టేందుకే నక్సలైట్లపై దాడులు, వక్ఫ్ బోర్డు చట్ట సవరణలు చేస్తున్నారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ అంశంపై తమ పార్టీ సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందని, రాజ్యాంగ అనుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బిల్లు రద్దు చేసే వరకు అటు న్యాయస్థానంలోనూ ఇటు బయట పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ మైనారిటీలను బూచిగా చూపి ఓటు బ్యాంకు రాజకీయాలతో తమ పదవిని కాపాడుకోవడానికి మోదీ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి విధానాలను నియంత్రించకుంటే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని, అట్టడుగున్న ఉన్న మైనారిటీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని వ్యవస్థల ఆస్తుల్ని నరేంద్ర మోదీ, అమిత్ షా కలిసి గౌతమ్ అదానికి, ముకేశ్ అంబానీలకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్ పెట్టుబడిదారులకు దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలను తాకట్టు పెడుతుందని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే ఖగర్ ఆపరేషన్, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు అంటూ మండిపడ్డారు. భవిష్యత్తులో క్రైస్తవుల ఆస్తులను, హిందువుల ఆస్తులను దోచుకునే ప్రయత్నం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, ఇప్టా జాతీయ కార్యదర్శి షేక్ గని, సీపీఐ నాయకులు షేక్ వలి, మేడా హనుమంతరావు, పుప్పాల సత్యనారాయణ, జి.సురేష్‌బాబు, చల్లా చిన ఆంజనేయులు, రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసరావు, చల్లా మరియదాసు, యశ్వంత్(శశి), చైతన్య, విరిగినేని వెంకటేశ్వరరావు, రామ్‌ప్రసాద్, జగన్నాథం, దూపాటి వెంకటరత్నం, సురేష్, బైండింగ్ బాబు, రోశిరెడ్డి, ఉప్పలపాటి శ్రీను, అత్తోటి నాగేశ్వరరావు, దూపాటి వెంకటరమణ, నారాయణ, రెంటాల కుమారి, దుర్గారావు, శివ, మోహిద్దీన్ పీరా, మస్తాన్, రసూల్, ఆవాజ్ నాయకులు చిష్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోషే, షేక్ కరీం, ముస్లిం లీగ్ పార్టీ నాయకులు బషీర్ అహ్మద్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సంఘాల నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ట్యాంకును, సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే ప్రక్రియలో భాగంగా శనివారం ఉదయం మంత్రి సంబంధిత అధికారులతో కలిసి తొలుత సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద మోటార్లతో మంచినీటిని పంపింగ్ చేస్తున్న ప్రక్రియను మంత్రి గమనించారు. ట్యాంకులో ఏ మేరకు నీరు ఉందని ఎన్ని మోటర్లతో వినియోగించారని, ఇంకా ఎన్ని రోజులు పడుతుందనే వివరాలు మంత్రి మునిసిపల్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీరులో ఎలాంటి తేడా ఉండకూడదని స్పష్టం చేస్తూ తప్పనిసరిగా పరీక్షించి పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని మంత్రివర్యులు మున్సిపల్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తరకటూరు మంచినీటి పథకం ద్వారా మచిలీపట్నం, పెడన, గూడూరు మండలాల ప్రజలకు అవసరమైన తాగు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మచిలీపట్నంలోని పంపుల చెరువు, తరకటూరులోని సమగ్ర మంచినీటి పథకాన్నీ మంచినీటితో నింపడానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద 450 హెచ్పి సామర్థ్యం గల అదనపు మోటార్లు తెప్పించి గత వారం రోజులుగా నీటిని పంపింగ్ చేయడం జరుగుతుందన్నారు. మరో 4 రోజుల్లో నీటిని తోడే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ప్రస్తుతం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 5.1 మీటర్లు కాగా ప్రస్తుతం 4.5 మీటర్లు మేరకు నీరు ఉందన్నారు. గతంలో వేసవిలో మంచినీటికి చాలా ఇబ్బంది పడుతుంటే ఇక్కడ 70 హెచ్పి మోటార్లకు అదనంగా మరో 460 హెచ్పి మోటార్లు, గదులు, ట్రాన్స్ఫార్మర్, ఇంజన్లు ఏర్పాటు చేశామన్నారు. మచిలీపట్నం నగరంలోని పంపు చెరువులో ప్రస్తుతం 8 అడుగుల వరకు నీరు ఉందని, 13 అడుగుల పూర్తి సామర్థ్యం వరకు నీటిని నిలువ చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. వచ్చే 70 రోజుల వరకు మంచినీటికి ఎలాంటి కొరత లేకుండా అన్ని చెరువులను పూర్తిగా నింపుకుంటున్నామన్నారు. ఈ ప్రక్రియను పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. జాతీయ రహదారి అధికారులతో కూడా మాట్లాడి తరకటూరు నుండి బందరు వరకు చుక్క నీరు కూడా లీకేజీ కాకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, శాసనసభ్యులు వడ్డీ రంగారావు చొరవతో ఇక్కడ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం జరిగిందన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని మంచినీటి కొరత రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఫిల్టర్ బెడ్లను 2.40 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేశామని, టెండర్ల ప్రక్రియ నడుస్తుందని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కృష్ణా నది నుండి వాటర్ గ్రిడ్డు ద్వారా బందరు వరకు పైప్ లైన్ వేయించి ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు గమనించి భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మునిసిపల్ డి ఈ రాంప్రసాద్, ఏఈ రాజేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నాగరాజు, జల వనరుల శాఖ ఏఈ హరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, ఇలియాస్ భాష,లంకే శేషగిరిరావు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడరన్ విజయ పరంపర

**విశాలాంధ్ర-విజయవాడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాల్లో మోడరన్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అకాడమీ డైరెక్టర్ ఎస్ నాగ పూర్ణిమ వివరాలను వెల్లడిస్తూ మొదటి సంవత్సరం ఇంటర్‌లో చలువాది లేఖ్య సుకీర్తి 491, టి లీల గోవర్ధన 490, పి చందన దుర్గా 489, టి నాగలక్ష్మీ యశ్వినీ 489, కె జ్ఞానలక్ష్మీ నికిత 486, మార్కులతో 97శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ యంఈసీ విభాగంలో 98శాతం , సీఈసీ విభాగంలో 94.5శాతం ఉత్తీరణ సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులలో అధిక శాతంలో 99మార్కులు రావటం సంచలనం అన్నారు. మాథమాటిక్స్‌లో నూటికి నూరు మార్కులు రావడం మోడరన్ అకాడమీ విద్యార్థులు రికార్డు బద్దలుకొట్టారని తెలిపారు. ఈ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 95శాతం ఉత్తీర్ణత సాధించిడం విశేషమన్నారు. గత 30సంవత్సరాలు కామర్స్ విద్యా రంగంలో అసాధారణమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

## నిర్బంధాలతో పాలన తగదు

**విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్:** పాలకులు నిర్బంధాల నడుమ పాలన సాగించటం తగదని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరినాథ్ విమర్శించారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న తనను పోలీసులు నిర్బంధించటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలు చేస్తూ, ప్రజల్లో ఉండే నేతలు ప్రజలు ఎదుర్కొనే దీర్ఘకాలిక సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించే అవకాశం ఉందనే అనుమానంతో నిర్బంధాలకు గురి చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజా సమస్యలు తెలిసే అవకాశం లేని ముఖ్యమంత్రి పర్యటనలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు.

## హెచ్ ఎం శ్రీనివాసరెడ్డికి అంబేద్కర్ ప్రతిభా పురస్కారం

**విశాలాంధ్ర-పెదకూరపాడు:** మండలం పరిధిలోని 75 త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాసరెడ్డికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం ఇస్తున్నట్లు పుడమి సాహితీ వేదిక తెలంగాణ వారు శనివారం తెలిపారు .ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా, వ్యాసకర్తగా విద్యారంగంలో, సామాజిక రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని శ్రీనివాస రెడ్డికి ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జాతీయ స్థాయిలో విద్య, వైద్యం,సాహిత్యం, సాంస్కృతిక,సామాజిక సేవ,క్రీడలు లాంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఈ జాతీయ పురస్కారాన్ని నిర్వాహకులు ఇస్తున్నారు.ఏప్రిల్ 13 ఆదివారం నల్గొండ జరిగే ఒక కార్యక్రమంలో వివిధ రంగాల్లోని ప్రముఖ వ్యక్తులు పాల్గొని పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.ఈ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాస రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం గుంటూరు,పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.తిరుమలేష్,ఆర్. శ్రీనివాస రెడ్డి,ప్రముఖ విద్యావేత్త బి. శివరామయ్య, పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య,ఎస్.ఎంసి చైర్మన్ జి.పున్నారావు,గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు,పలువురు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉత్సాహంగా కొనసాగుతున్న జనసేవాదళ్ శిక్షణ

## నేడు తరగతులకు హాజరుకానున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేవాదళ్ శిక్షణా తరగతులలో మూడవ రోజు యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందుతున్నారు. శనివారం మంగళగిరి మండలంలోని చిన్నకాకాని గ్రామంలో ఏర్పాటుచేసిన జనసేవాదళ్ శిక్షణ తరగతులకు ఇన్స్ట్రక్టర్లుగా నార్ల వెంకటేశ్వరరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పీఎల్ వెంకటేశ్వర రావు, హేమ శంకర్, మురళీలు వ్యవహరించారు. వీరి శిక్షణలో యువత ఎంతో ఉత్సాహంగా శిక్షణను తీసుకుంటున్నారు.

ఈ శిక్షణా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య, సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వ రరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జె.శంకరరావు, పొదిలి మరియదాసు, కుక్కమల్ల ధను సందర్శించారు.

**నేడు నారాయణ రాక:** జనసేవాదళ్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులకు ఆదివారం ఉదయం 10 గంటలకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ హాజరుకానున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు.

### యువకుని యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-వినుకొండ టౌన్: వినుకొండకు చెందిన ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన ముద్దం నవీన్ అనే యువకుడు బైక్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఆయన పురుగుమందు సేవించి, అపస్మారక స్థితిలోకి వెళ్లగా, కుటుంబసభ్యులు వైద్యసేవల నిమిత్తం తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. వినుకొండ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

### అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 14వ తారీకు సోమవారం నిర్వహించే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి శాంతి భద్రతలకు సహకరించాలని పామర్రు సీఐ సుభాకర్, కూచిపూడి ఎస్సై కే.ఎన్ విశ్వనాథ్ కోరారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో కూచిపూడి పోలీస్‌స్టేషన్లో శనివారం ఆ సంఘం యువజన సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ వేడుకలు నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. ఆ కార్యక్రమాన్ని పండగ వాతావరణం గా జరుపుకుని తమకు సహకరించాల్సిందిగా వారు కోరారు.

### క్యాష్ కౌంటర్లు నేడూ పనిచేస్తాయి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఆదివారం కూడా పన్ను చెల్లింపులకు నగరపాలక సంస్థ పరిధిలోని 13 క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని వీఎంసీ డిప్యూటీ కమిషనర్ సృజన శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను , ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లిస్తే వడ్డీపై 50శాతం రాయితీ పొందవచ్చని, 2025-26 సంవత్సరానికి ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను ఏక మొత్తంలో చెల్లిస్తే 5శాత రాయితీ పొందవచ్చని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నగరంలోని 13 క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని పన్నులు చెల్లించాలని సూచించారు.

### మొవ్వ సబ్ రిజిస్ట్రార్‌కు రూ. 1.20 లక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వసెలవు దినాలలో సైతం రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయటంతోఆదాయం లభిస్తోంది. దీనిలో భాగంగా రెండవ శనివారం (12వ తారీకు) మొవ్వ సబ్.రిజిస్ట్రార్ కార్యాలయంలో వ్యవసాయ భూమి సేల్ రిజిస్ట్రేషన్ కింద స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు యూజర్ చార్జీల కింద రెవెన్యూగా1,20,500 ఆదాయం లభించినట్టు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ ఎన్. గణేష్ బాబు తెలిపారు

### చందర్లపాడులో కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-నందిగామ/చందర్లపాడు:- చందర్లపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు బత్తుల వీరబాబు శనివారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన వీరబాబు ఐదు సంవత్సరాలు నుంచి తనకున్న భూమితో పాటు కొంత భూమి కౌలుకు తీసుకుని ఎకరంన్నర మిరప తోటతో పాటు పత్తి సాగు చేపట్టాడు. గడిచిన ఐదేళ్ల నుంచి వ్యవసాయం కలిసి రాక అప్పుల పాలు కాగా గతేడాది తన సొంత భూమి ని స్థానిక సహకార సంఘం లో తనఖా పెట్టి 7 లక్షలు అప్పు తీసుకున్నాడు. దీంతో పాటు బయట వడ్డీకి తీసుకువచ్చిన అప్పులు మరో ఐదు లక్షల వరకు ఉన్నాయి. ఈ ఏడాది పత్తి పంట దిగుబడులు అంతంత మాత్రం కాగా మిరప పంట ధర లేక మరింతగా అప్పులు పెరిగిపోయి మనో వ్యధ చెందుతుండగా భర్త వీరబాబు మనో వేధన చూసి బార్య తన పుట్టింటికి వద్దకు తీసుకువెళ్ళి కొంత ఆర్థిక సహాయం కోసం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో మనస్తాపానికి గురై ఈ నెల 5 వ తేదీన వీరబాబుపురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోగా వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం విజయవాడ ప్రవేటు హస్పటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### ఘనంగా మారెమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడ గ్రామదేవత శ్రీమారెమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగే జాతరలో భాగంగా రెండవ రోజైన శనివారం గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో నేతలు గుడివాక శివరావు, సూదాని నందగోపాల్, సూదాని సత్యనారాయణ, శీరం మురళీకృష్ణ, సూదాని దుర్గ, సూర్యప్రకాష్, చీదేపూడి చరణ్, సూదాని నాంచారయ్య, శీరం ఉపేంద్ర, సూదాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల హవా

విశాలాంధ్ర-విజయవాడ : ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య కళాశాల చుట్టుగుంట క్యాంపస్ విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ హరిబాబు విద్యార్థులను అభినందిం చారు. షేక్ ఆఫీఫా తబస్సుమ్ 992 మార్కులు సాధించి సీనియర్ ఇంటర్‌లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. సి హెచ్ వైష్ణవి 987మార్కులు ఎంపీసీలో సాధించినట్లు తెలిపారు.స్నేహలత 984, కె యం వంశీ కృష్ణ 983, జూనియర్ ఇంటర్‌లో ఎ సంధ్య 464, కె ప్రణీత 464, ఎండి ఖలీఫ్ అహ్మద్ 463 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ స్థానంలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు రూ 5000 నగదు బహుమతి అందజేశారు. ఏజియం కె రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ గోకర్ణేశ్వరరావు, షేక్ నాగూర్ మీరావలి, పి గణేష్, వైస్ ప్రిన్సిపల్ నీలియ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

### బొడ్డు నాగయ్య కళాశాలలో 80% ఉత్తీర్ణత

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో 80% ఉత్తీర్ణత సాధించి జిల్లాలో నాలుగు స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ కే ఎస్ వి ఎస్ రామారావు తెలిపారు. ఈ కళాశాల నుంచి ఫస్ట్ ఇంటర్ పరీక్షలకు 75 మంది హాజరు కాగా 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇంటర్ పరీక్షలకు 42 మంది హాజరు కాగా 34 మంది పాసైనట్లు ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఓ ఏ ఎస్ గ్రూపులోపేరం. మహాలక్ష్మి 500 మార్కులకు గాను 478 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఫస్ట్ ఇయర్ బైపీసీలో మేడక. గీతిక 440 మార్కులకు గాను 425 మార్కులు సాధించింది.సి ఈ సి లో ఎన్. వి. ప్రవలిక 500 మార్కులకు గాను 470 మార్కులు సాధించింది. సెకండ్ ఇంటర్లో షేక్ మోబినా 1000 మార్కులకు గాను 930 మార్కులు సాధించింది. మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ బల్లిపర్రు గురుకుల పాఠశాలలో ఫస్ట్ ఇంటర్ పరీక్షలకు 45 మంది విద్యార్థులు హాజరు కాగా 37 మంది ఉత్తరయ్యారు. సెకండ్ ఇంటర్ పరీక్షలకు 43 మంది విద్యార్థునులు హాజరు కాగా 38 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రూతమ్మ తెలిపారు. సెకండ్ ఇంటర్ ఎంఈసీ గ్రూపులో తా దంకి మైథిలి 1000 మార్కులకు గాను 944 మార్కులు గోశాల సిరి 1000 మార్కులకు గాను 847 మార్కుల సాధించి ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

## అంబేద్కర్ జయంతికి తరలిరండి

**సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపు**

విశాలాంధ్ర-విజయవాడ: అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కోరారు. శనివారం దాసరిభవన్‌లో ఎన్టీఆర్‌జిల్లా చేతివృత్తిదారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతివృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా 50 సంవత్సరాలు దాటిన బీసీ వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, చేతివృత్తిదారులకు పరికరాలు సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. ఏప్రిల్ 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 10.30 గంటలకు బందర్‌రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చేతివృత్తిదారులు, దళిత హక్కుల పోరాట సమితి సభ్యులు సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేతివృత్తిదారుల సమైక్య వర్కింగ్ ప్రెసిడెంట్ బివి ఆంజనేయులు, కార్యదర్శి బుద్దారావు వెంకట్రావు, ఉపాధ్యక్షులు రాచాకుల శ్రీనివాసరావు, మోకా దుర్గారావు, కూరే వెంకోటి, సమైక్య సహాయ కార్యదర్శి కొడాలి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

### తాళ్ళపాలెంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : తాళ్ళపాలెం పంచాయతీ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు మరియు రవాణా చేస్తున్న ఇసుక మాఫియా ను కట్టడి చేసి పర్యావరణాన్ని కాపాడవలసినదని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ గార్కి తాళ్ళపాలెం ప్రజలు విన్నపం చేసుకున్నారు. యదేచ్చగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని, స్థానిక అధికారులు వారు ఇచ్చే మామ్ముళ్ల మత్తులో మునుగుతున్నారో లేక మాఫియా పత్తిళ్ళకు తల వంచారో తెలియదు కాని తాళ్ళపాలెం పంచాయితీ పరిధిలో నిబంధనలకు నీళ్ళొదిలేసి పర్యావరణానికి పాడెకట్టేసి స్థానిక అధికారులు చోద్యం చూస్తున్నారు. సామాజిక బాధ్యతతో సమాచారమిచ్చిన వ్యక్తుల మీద దౌర్జన్యకాండ చేస్తున్నా చలనం లేని ప్రభుత్వం పనితీరును బట్టి అనిపిస్తోందని ప్రజలు అంటున్నారు. గతంలో సునామీ వచ్చినపుడు సముద్ర సమీపంలో అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు చేసి అక్రమార్జన చేసుకోవడం వలన చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలన్నీ ముంపుకు గురై ప్రజలందరూ నిరాశ్రయులవడం అందరికీ తెలిసినా కూడా ప్రకృతి కన్నెర్ర చేస్తుందనే భయం లేకుండా ప్రజలు ఎలా పోతే మాకెందుకని అక్రమ అధికారులు అండదండలతో మాఫియా ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా చేస్తున్నారు. కనీసం ఉన్నతాధికారులైనా ఈ వీడియోలను పరిశీలించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి ఇక్కడి ప్రాంత ప్రజలకు ఇసుక అవసరాలకు తగ్గట్టుగా నిబంధనల మేరకు సులభమైన రీతిలో ఇసుక సరఫరా అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ గారికి మరియు ఎస్పీ ఆర్. గంగాధర రావు గారికి విన్నవించుకుంటున్నారు.

# బొప్పాయి పంట పరిశీలన

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలోని రామచంద్రపురంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన బొప్పాయి, మొక్కజొన్న, మునగ, మామిడి పంటలను శనివారం ఎన్టీఆర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, మండల ఉద్యాన శాఖ అధికారి బి. నరేంద్రకుమార్ పంటను పరిశీలించి నష్ట త్రీవ్రతను అంచన వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతు మండలంలో మొత్తం బొప్పాయి సాగు 38.6 హెక్టార్లు రైతులు సాగు చేస్తున్నారని పెనుగాలులు దాటికి 14.2 హెక్టార్లు లో బొప్పాయి పంట పూర్తిగా నష్టం వాటిల్లిందని అన్నారు. మండలంలో మామిడి సాగు 2000 హెక్టార్లులో సాగవుతూ ఉండగా గాలుల దాటికి మామిడి పంట500 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈ క్రాప్‌లో నమోదు చేసుకున్న బొప్పాయి రైతులకు ఎకరాకు రూ.10వేల చొప్పున ప్రభుత్వం ఉద్యాన శాఖతో నష్టపోయిన బొప్పాయి పంటకు అందచేస్తోందని తెలిపారు. పెను విపత్తుల సమయంలో ప్రతి ఒక రైతు కూడా తమ పొలాల్లో పంట వేసిన తర్వాత రైతులు కానీ కౌలు రైతులు కానీ తమ పొలాలను ఈక్రాప్ నమోదు చేయించుకోవడంతో విపత్తుల సమయంలో పంట నష్టం అంచనా వేయడానికి అటు ప్రభుత్వానికి ఇటు అధికారులకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని అందుకనే ప్రభుత్వం ఈ క్రాప్ విధానాన్ని తీసుకువచ్చిందని అన్నారు. పెనుగాలుల దాటికి మండలంలో నష్టపోయిన మామిడి రైతులకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు రూ 14 వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందుతుందని ఆయన అన్నారు అలానే గాలులు దాటికి విరిగిపోయిన బొప్పాయి చెట్లను కాయలను తోటల నుంచి తొలగించుకోవాలని ఆయన రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు తిమ్మిన శ్రీకాంత్ తుళ్లూరు సత్యనారాయణ నాగేశ్వరరావు శ్యామల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని నిడుమోలు సెక్టార్ పరిధిలోని పెద సనగల్లు పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో ఏడవ పౌష్టికపక్షోత్సవ వేడుకలులో భాగంగా ఐదవ రోజైన శనివారం ఈ వేడుకలు నిర్వహించారు. ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లులు ప్రీ స్కూల్ పిల్లలుపాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి : యలవర్తి

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్‌టిఆర్ స్టేడియంలో సమ్మర్ క్యాంపును గుడివాడ పరిసర ప్రాంతాలలోని 15 సం॥లోపు బాలబాలికలు సద్వినియోగం చేసుకోవలని కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు తెలిపారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మే 1వ తేది నుండి మే 28వ తేది వరకు వివిధ క్రీడా అంశలలో జరిగే సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, కోచ్‌లు, మేనేజర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం అధినేత మండల వెంకటేశ్వర రావు (రోశయ్య) 6వ వర్ధంతిని పురస్కరించుకొని కంచిక చర్లలో చలివేంద్రం ప్రారంభమైంది. రోశయ్య బట్టల దుకాణం వద్ద స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆయన కుమారుడు బట్టల దుకాణం యజమాని మండల సుధాకర్ శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## వృత్తి విద్యా కోర్సులతో మెరుగైన భవిష్యత్తు

విశాలాంధ్ర-ఉయ్యూరు : విద్యార్ధి దశ నుండి విద్యతోపాటు వృత్తి విద్యా కోర్సుల్లో కూడా శిక్షణను పొందడం వల్ల మెరుగైన భవిష్యత్తు సాధించవచ్చు అని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్ రావు అన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్ధులకు శనివారం పాఠశాలలో వృత్తి విద్యలో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో శారదా విద్యాసంస్థల విజయభేరీ

విశాలాంధ్ర-విజయవాడ: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శారదా విద్యాసంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారని శారద విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై. రమేష్ బాబు తెలిపారు. పరిమిత విద్యార్థులతో ఇంటర్ ఫలితాలలో శారద కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపటం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఎంపీసీ విద్యార్థులు ఐ. ప్రజ్ఞ 470 మార్కులు గాను 466 మార్కులు ,బి శృతి 465 మార్కులు, పివీఎస్ వర్షిని 465 మార్కులు, ఎం దేవ హర్షిని 465 మార్కులు, జే శ్వేత 465 మార్కులు, సిహెచ్ శ్రీనిధి 465 మార్కులు, సాధించారు. జూనియర్ బైపిసి విద్యార్థులు ఐ. సమృత 440 మార్కులు గాను 436 మార్కులు, ఎం కృష్ణ ప్రశాంత్ 434 మార్కులు ,కే గాయత్రి 433 మార్కులు, షేక్ అఫియా సఫీన్ 433 మార్కులు సాధించారని జీఎం జివి రావు వివరించారు. సీనియర్ విద్యార్థులు కే .యక్షిత 1000 మార్కులకు గాను 989 మార్కులు, జి రసజ్ఞ 989 మార్కులు, వి.శ్రీ కృతాంజలి 987 మార్కులు, బి. శ్రావణి 987 మార్కులు ఈ యశస్విని 984 మార్కులు, జి.అమల్ జాసన్ 984 మార్కులు, టి శేషశాయి గణేష్ 984 మార్కులు, దీన దయాల్ రేవంత్ 984 మార్కులు, బి నాగదీపిక 983 మార్కులు, కే వర్షిక 983 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సంస్థ యండి వై శారదాదేవి, సలహాదారు ఈఎస్ఆర్కే ప్రసాద్, జీఎం జీవిరావు విద్యార్థులను అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వర్గీకరణ రోస్టర్లో మాదిగలకు సమన్యాయం చేయ కుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం అని ఏపీ ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చరించారు. శనివారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నెల 10న సెక్రటేరియట్‌లో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి ఎస్సీ వర్గీకరణపై రోస్టర్ లో 6 మాదిగలకు, 8 మాలలకు అని చెప్పిన పర్సంటేజ్ లపై అసంతృప్తితో ఉన్నారని, ఈ లోపాన్ని సవరణ చేసి సమన్యాయం చేయమని కోరినా, ముఖ్యమంత్రి పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణలో మాదిగలకు సమన్యాయం చేయాలనే డిమాండ్ చేస్తూ ఈనెల 25న నెల్లూరు, 30న కడప, మే 30 న అమరావతిలో మాదిగ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు చెరుకూరి కిరణ్ మాదిగ, పునూరు జార్జి తదితరులు పాల్గొన్నారు.

## గురువిందగుంటలో పౌష్టికాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని గురువిందగుంట గ్రామంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల సూపర్‌వైజర్ జి. అరుణకుమారి ఆదేశాల మేరకు ఆ గ్రామ సర్పంచ్ దుంగ కోటేశ్వరమ్మ అధ్యక్షతన స్థానిక అంగనవాడి కేంద్రంలో సమావేశం శుక్రవారం జరిగింది. మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. వనజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త అన్నపూర్ణ, ఆశ వర్కర్ నాగేశ్వరమ్మతదితర మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లో పోషణ పకావడ సదస్సు

విశాలాంధ్ర-గంపలగూడెం : ఇంటి విషయాల్లో పురుషుల యొక్క పాత్ర పై కార్యక్రమాలు. తల్లులకు ఇంటి పనిలో సహాయం చేయటం మరియు మెరుగైన తల్లి సంరక్షణ మరియు పోషకాహారం అందించడంలో తోడ్పడటం కొరకు పురుషులతో అవగాహన సదస్సు మరియు కాంప్లిమెంటర్ ఫీడింగ్. 6 నెలల పిల్లలకు సురక్షితమైన తగినంత మోతాదులో మరియు సముచితమైన కాంప్లమెంటర్ ఆహారాల పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కృష్ణా జిల్లా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : 2024-25 సంవత్సరానికి కృష్ణాజిల్లాను మొదటి స్థానంలో నిలిపినందుకు నుండి మొదటి సంవత్సరానకు ఇంటర్ విద్యార్థులు 24,571, రెండవ సంవత్సరానికి 20,885 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 19,523 మంది విద్యార్థులు పాస్ అయినారు. మన రాష్ట్రం ఈ సారి కూడా మొదటి స్థానంలో నిలిచి నందుకు, జిల్లాను మొదటి స్థానంలో నిలుపుకున్నందుకు, పరీక్షల నిర్వహణలో వెన్నంటి ఉండిపూర్తి సహాయ సహకారాలను అందించిన జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ గార్కి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్. గంగాధర రావు గార్కి జిల్లా ఇంటర్ మీడియట్ విద్యా శాఖ తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డైరెక్టర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్,తాడేపల్లి వారి సంస్కరణలు, సంకల్ప ప్రోగ్రాం అమలు పరచడం వలన గత 10 సంవత్సరాల కంటే ఎక్కువ శాతం నమోదు చేయడం జరిగింది. జిల్లాలో మొదటి సంవత్సరం 61 శాతం, రెండవ సంవత్సరం 79 శాతం నమోదు చేశారు. మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల యధావిధిగా జిల్లాలో 87 శాతం సాధించి మొదటి స్థానం దక్కించుకోగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల అవనిగడ్డ 83.5 శాతంతో రెండవ స్థానం దక్కించుకోగా, లేడి ఆంప్తాల్ జూనియర్ కళాశాల మచిలీపట్నం 79 శాతం తో మూడవ స్థానం దక్కించుకోవడం జరిగింది. లేడీ ఆంప్తాల్ ప్రభుత్వ కళాశాలలో ఎ. బాల త్రిపుర సుందరి (ఎంపిసి) 1000 మార్కులకు 980 తెచ్చుకుని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో క్షేత్రయ్య జూనియర్ కళాశాల మొవ్వకు చెందిన కె. మురళీధర్ (ఎంపిసి) 1000 మార్కులుకు 973 మార్కులు సాధించాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకునూరు వి. వరలక్ష్మి (ఎంపిసి) మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల అవనిగడ్డ కె.మేఘన సంధ్య (బైపిసి) ఇరువురు 1000 మార్కులకు 954 తెచ్చుకుని జిల్లాలో తృతీయ స్థానంలో నిలిచారని జిల్లా విద్యాశాఖ అధికారి పిబి. సాల్మన్ రాజు తెలిపారు.

## కళారత్నలకు కళా సంస్థలు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, రాగ సుధామయి క్రియేషన్స్ సంయుక్త నిర్వహణ లో కౌతా కళ వేదిక పై జరిగిన సినీ సంగీత విభావరి కార్యక్రమంలో కళారత్న పురస్కార స్వీకర్తలు దామోదర గణపతిరావు, రామకూరి (రంగం) రాజేష్, డాక్టర్ కమ్ముల శేషుకుమార్‌లకు అభినందన పూర్వక సత్కారం ఇచ్చారు. వేదికపై చింతకాయల చిట్టిబాబు, బోడి అంజనేయ రాజు, శింగంశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తీర గ్రామాల ప్రజలకు తాగునీరు

విశాలాంధ్ర-అవనిగడ్డ: తీర గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యం లో తాగునీరు అందించారు. శనివారం కోడూరు మండలం పాదాలవారి పాలెం, శు క్రవారం ఇరాలి, పాలకాయ తిప్ప గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు అందచేశారు.

## ఇంటర్‌లో 87% ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం జనరల్ కోర్సుల్లో 92 మందికి 80 మంది ఉత్తీర్ణులై 87% ఉత్తీర్ణత సాధించారు. శనివారం ఆ కళాశాల ప్రధాన ఆచార్యులు కే ఏఎస్‌వి ప్రసాద్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి సుధాకర్ బాబు తెలిపారు. విద్యాశాఖ శనివారం ఇంటర్ రెండు సంవత్సరాల పరీక్షా ఫలితాలను విడుదల చేయగా కాలేజీ పరీక్ష ఫలితాలను తెలిపారు.

## రామలింగేశ్వరునికి అన్నాభిషేకం

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారంతో కలిసి రావటంతో దేవాలయాలలో విశేష పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగానే కూచిపూడి బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో లఘు మహాన్యాసపూర్వకఏకాదశ రుద్రాభిషేకాలు, శివునికి ప్రీతికరమైన అన్నాభిషేకం నమకం చమకం పారాయణాలతో నిర్వహించారు.

## మక్కపేట-కన్నీవీడు డొంక రోడ్ లో చెట్లు నరికివేత

విశాలాంధ్ర-వత్సవాయి : మక్కపేట గ్రామం నుండి కన్నీ వీడు వెళ్లే డొంకరోడ్లో రోడ్డు ప్రక్కనే ఏపుగా పెరిగిన వృక్షాలను నరికి వేస్తున్నారు ఓ పక్కన ప్రభుత్వాలు పచ్చని చెట్లను పెంచండి మొక్కలు నాటండి అనే నినాదాలతో ముందుకు వెళ్తుంటే పలువురు వ్యాపారస్తులు నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా వృక్షాలను నరికి వేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మేల్కొని పర్యావరణాన్ని కాపాడే పచ్చని చెట్లను కాపాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## రహదారికి మహర్దశ

విశాలాంధ్ర-తాడికొండ : పొన్నెకల్లు రహదారికి మహర్దశ పట్టింది. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పొన్నెకల్లులో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని రహదారులను అధికారులు బాగు చేస్తున్నారు. ఇప్పటివరకు గతుకులు, గోతులు, కంపచెట్లతో ఉన్న రహదారికి మోక్షం లభించింది. రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లను జేసీబీతో తొలగించారు. గోతులు, గుంతలమయంగా ఉన్న రహదారిని మనుగడలోకి తీసుకువచ్చారు.

## నేడు ఎస్‌హెచ్‌ఓలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి నెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఈ నెల 13 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటలకు వరకు ఎండోక్రైనాలజీ వైద్య సేవలకు సంబంధించి 'ఉచిత వైద్య శిబిరం' ఎస్‌హెచ్‌ఓ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్, పావులూరి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం నందు ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ నంద పాటి వెంకట సందీప్ పాల్గొంటారన్నారు. డయాబెటీస్, తదితర అంశాలపై అవగాహన సభ జరుగుతుందన్నారు. ఎవరైతే పైన తెలిపిన సమస్యలుతో బాధపడుతున్నారో వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి కొత్త సొగసులు

విశాలాంధ్ర-తాడికొండ : ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొన్నెకల్లు రానున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. ఈ నేపథ్యంలో గత ఇరవై సంవత్సరాల క్రితం ప్రతిష్ఠించిన అంబేద్కర్ విగ్రహానికి అధికారులు పునర్నిర్మాణ పనులు చేపట్టారు. గ్రానైట్‌తో చుట్టూ అందంగా తీర్చిదిద్దారు. కొత్త హంగులు, విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దనున్నారు. ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

## జీజేఎల్ఏ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా రత్నశేఖర్, లక్ష్మణరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 'ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్' (జీజేఎల్ఏ)ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా జీజేఎల్ఏ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులుగా ఎస్. రత్నశేఖర్, ఉపాధ్యక్షులుగా బి.లక్ష్మణరావు, సెక్రటరీగా ఎం.వరహాచారి, జాయింట్ సెక్రటరీగా డి.అనిల్ కుమార్, కోశాధికారిగా ఎల్.నూర్‌భాష, మహిళా సెక్రటరీగా ఎన్.మాధవి, స్టేట్ కౌన్సిలర్‌గా ఎస్.ఆశాజ్యోతిలు ఎన్నికయ్యారు. వీరందరూ 2028 వరకు తమ హోదాల్లో కొనసాగుతారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా ఎన్నికల అధికారిగా, సూర్యదేవర శ్రీనివాసరావు పరిశీలకులుగా ఈ ఎన్నికల్లో వ్యవహరించారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రత్నశేఖర్,లక్ష్మణరావులు మాట్లాడుతూ జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగుల సమస్యలే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.సునీత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సుధాకర్, ఎం.వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యోదయ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నాం: డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వికసిత్ భారత్ ధ్యేయంగా బీజేపీ అంత్యోదయ సిద్ధాంతానికి కట్టుబడి ఉందని గుంటూరు తూర్పు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ మండలంలో 'గావ్ చలో అభియాన్' కార్యక్రమాన్ని డాక్టర్ ఉమా శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాజ్ సెంటర్ కూడలిలో ఉన్న దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అమలవుతున్న ప్రతి సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. అనంతరం స్థానిక ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాల గురించి.. ఉచిత ఔషధాల పంపిణీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు అవసరమైన మెడిసిన్ స్టోరేజ్ ర్యాకులు బీజేపీ 6వ మండల నాయకులు మైలవరపు ప్రవీణ్, వేమూరి అనిల్ సమకూరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 6వ మండల అధ్యక్షులు మలిశెట్టి పవన్ కుమార్, నాయకులు సురేష్ కుమార్ జైన్, 4వ మండల అధ్యక్షులు రామకృష్ణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె శేషగిరి, వేమూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో వైష్ణవి ప్రతిభ

విశాలాంధ్ర-తెనాలి : స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ ఎం.పి.సి.లో కె.రాజేశ్వరి 986/1000, సీనియర్ బైపిసిలో జి.వెంకట లక్ష్మీదుర్గ 982/1000, జూనియర్ యంపిసిలో కె.శిరీష, వి.జానకిరామ్‌లు 459/470 మార్కులు సాధించగా, జూనియర్ బైపిసిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు పి.మేరీమహిత 434/440 మార్కులు సాధించిందని, సైన్స్ గ్రూప్‌లో కాకుండా ఆర్ట్స్ గ్రూపుల యందు కూడా రాష్ట్రస్థాయిలో విద్యార్థులు మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్‌లో 900లకు పైగా 54 మంది విద్యార్థులు, జూనియర్ ఇంటర్‌లో 47 మంది 400 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు వీరేంద్ర, బాబు, లలిత, షంషాద్ బేగం, మౌనిక, రోజ్‌మేరి, నందకిషోర్, నవీన్ ఆరోన్ తదితరులు అభినందించారు.

## జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవం సభ జరిగింది. సభకు సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు. జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదగా ఉత్తమ జర్నలిస్టులుగా బాపనపల్లి శ్రీనివాసరావు(జంతు సంరక్షణ, బాల కార్మికుల నిర్మూలన విభాగం), బత్తుల సాంబశివరావు (పొలిటికల్ విభాగం), వెటరన్ జర్నలిస్టుగా అవ్వారు శ్రీనివాసరావు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు బాపనపల్లి, బత్తుల, అవ్వారును అభినందించారు.

## 21 వరకు హనుమాన్ దీక్షాపరులకు బిక్షా కార్యక్రమం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హనుమత్ జయంతి సందర్భంగా స్థానిక కొత్తపేట, శ్రీ హనుమాన్ చౌక్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ హనుమాన్ దీక్షా సమాజం వారితో 38వ శ్రీ హనుమత్ జయంతి ఉత్సవాలు భక్తుల సహాయ, సహకారాలతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు శ్రీ హనుమాన్ దీక్షా సమాజం గౌరవాధ్యక్షులు తిరువళ్లూరు వెంకట సుబ్బారావు శనివారం పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ వరకు దేవాలయం నందు శ్రీ హనుమాన్ దీక్షాపరులకు బిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారని చెప్పారు.శ్రీ హనుమాన్ దీక్షా సమాజం కమిటీ నాయకులు నాగేశ్వరరావు, చిత్తజల్లు రమేష్, మారుతి, వెంకట రమణ, వంశీ ప్రసాద్, బాపిరాజు, అర్చక, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఇంటర్ పరీక్షా ఫలితాలలో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జూనియర్ ఎంపీసీ విభాగంలో భాష్యం ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు ఎన్.శ్రీరామ్, డి.మణికంఠ, కె.చిన్మయిగౌడ్, యాసిన్ సాజిద్, పి.సంజయ్లు 470 మార్కులకుగానూ 466 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో మొత్తం 420 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎన్.జయశ్రీ 1000 మార్కులకుగానూ 991 మార్కులు, జె.తారణి, కె.కావ్యశ్రీలు 990 మార్కులు సాధించారన్నారు. సీనియర్ విభాగంలో మొత్తం 218 మంది విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించారని రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా జూనియర్ బైపీసీ విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థి ఎ.ప్రమోదలక్ష్మి 440 మార్కులకుగానూ 436 మార్కులతో పాటు పది మంది విద్యార్థులు 435 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. మొత్తం 84 మంది విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో జి.హాసిని, వై.నాగశరణ్యలు 1000 మార్కులకుగానూ 989 మార్కులు, ఎల్.నవ్య, షేక్ వసీమా, బి.భవ్యలు 988 మార్కులు సాధించారని తెలిపారు.విద్యార్థులను ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్‌లు అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో వీజే విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-మంగళగిరి : ఇంటర్ పరీక్షా ఫలితాలలో వీజే జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ శనివారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో జొన్నాదుల వెంకట నాగ అమృత 987 మార్కులతో ప్రథమ స్థానాన్ని, వెనిగళ్ళ అనూష 980 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బైపీసీ విభాగంలో పి.వెంకట శారదాంబ 949 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎస్.చరణ్ తేజ 945 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, జి.వెంకట సాయి లోకేష్ 945 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎంఈసీ విభాగంలో కె.కీర్తి నాగసాయి 947 మార్కులతో ప్రథమ స్థానాన్ని, టి.శ్రీకర్ ఆనంద్ 905 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, హెచ్ఈసీ విభాగంలో జి.రమ్య 959 మార్కులతో ప్రథమ స్థానాన్ని, సీఈసీ విభాగంలో బి.ప్రవల్లిక 963 మార్కులతో ప్రథమ స్థానాన్ని, డి.ఆశ్రిత 848 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించినట్లుగా తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ఎన్.బిందు పల్లవి 464 మార్కులతో ప్రథమ స్థానాన్ని, వి.హాసిని 460 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బైపీసీ విభాగంలో కె.వెంకట నాగ హేమ్ సాయి 427 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎన్.శ్రీ ఉపేంద్ర 424 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎంఈసీ విభాగంలో ఏ.రాకేష్ సాయి తేజ 480 మార్కులతో ప్రథమ స్థానాన్ని, సిహెచ్ భువనలక్ష్మి 476 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, సీఈసీ విభాగంలో కె.చరణ్య 471 మార్కులతో ప్రథమ స్థానాన్ని, కె.జయశ్రీ 466 మార్కులతో ద్వితీయ స్థానాన్ని పొందారని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపక సిబ్బందికి, తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ అవ్వారి సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ జి.లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో వివేక విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-తెనాలి : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో వివేక విద్యాసంస్థల విద్యార్థులు సీనియర్ ఇంటర్‌లో షేక్ ఫరీదా 989/1000మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో పి.కృష్ణప్రియ 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తమ సత్తాను చాటారని వివేకా విద్యాసంస్థల అధినేత వీరనారాయణ తెలిపారు. సీనియర్ ఇంటర్ యం.ఈ.సిలో సిహెచ్. గురులావణ్య 978/1000, బైపిసిలో వాణిశ్రీ వజ్రం 981/1000, కబీర్‌ఖాన్ 988/1000, దుర్గాప్రసాద్ 988/1000, చైతన్య 987/1000, జి.తనూజ, యస్.రంగాలు 986/1000, జ్ఞానకార్తీక్, భావన, వర్షిణిలు 985/1000, ఎన్.జశ్వంత్ 984/1000 మార్కులు మరియు 16 మంది విద్యార్థులు 980/1000 మార్కులు సాధించి అద్భుతమైన ప్రతిభను చాటారన్నారు. జూనియర్ ఇంటర్‌లో కృష్ణప్రియ 467/470 మార్కులు సాధించగా 25 మంది విద్యార్థులు 460పైగా సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. బైపిసిలో 430/440, యం.ఈ.సి. 482/500 మార్కులు సాధించి మిస్బా మరియు వై. లిఖితలు విద్యాసంస్థలో ప్రథమంగా నిలిచారన్నారు. జె.ఈఈ మెయిన్స్‌లో 99.37% జాతీయ స్థాయిలో తెనాలి నుండి రికార్డు సృష్టించిన టి.పవన్‌కుమార్‌తో ప్రారంభమైన ఫలితాలు ఈ రోజు ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయిలో రికార్డు మార్కులతో వివేక విద్యార్థులు చరిత్ర సృష్టించారన్నారు. విద్యార్థిని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, శ్రీనివాస్, సునీల్, సిఈఓ ఉదయ్‌కిరణ్, కొల్లిపర జూనియర్ కళాశాల ట్రెజరర్ ప్రభాకరరెడ్డి, మురళి, రాంబాబు, రాగూర్ తదితులు విద్యార్థులను అభినందించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-ఈపూరు: పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్య మవుతుందని సిడిపిఓ బి.అరుణ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 7వ పోషణ పక్షోత్సవ వేడుకలు మండలంలోని ఊడిజర్ల ఎస్సీ కాలనీ అంగ న్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మెరుగైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని,తల్లులకు వెయ్యి రోజుల సంరక్షణ గురించి వివరించారు. సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన రెండేళ్లలోపు అనారోగ్య సమ స్యలను త్వరగా గుర్తించడం ద్వారా వారిని త్వరితగతిన సాధారణ స్థితికి తీసుకురాగలమని అన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్లు కే చిన్నమ్మాయి అంగన్వాడీ కార్యకర్తలు ఆశాలు గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## శ్మశాన అభివృద్ధికి వితరణ

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని లింగారావు పాలెం గ్రామ నివాసి చార్టెడ్ అకౌంటెంట్ నంబూరి నరసింహారావు తన గ్రామంలోని హిందూ శ్మశాన అభివృద్ధికి రూ.7.09 లక్షల నిధుల వితరణగా అందజేశారు. ఆ నిధులతో స్మశానవాటికలో శివుడు, సత్యహరిచంద్రుడు విగ్రహాలను ఏర్పాటు చేశారు. అంత్యక్రియల నిర్వహణకు అవసరమైన రెండు ప్రత్యేక గదులు, నీటి వసతి కోసం విద్యుత్తు మీటర్, నీటి పైపులైన్, నీరు నిల్వ చేసే సంపు నిర్మించారు. దాత నంబూరి నరసింహారావు కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు శనివారం విగ్రహాలు ఆవిష్కరించి, నూతన గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు అలోకం పెద్దబ్బయ్య, కట్టా శ్రీహరిరావు, నంబూరి తులశయ్య, కృష్ణారావు, తోకల రాఘవయ్య, మాబు సుబానీ, తోకల శ్రీనివాసరావు, రాజేష్ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అమరేశ్వర స్వామి ఆలయ సహాయ కమిషనర్‌గా రేఖ

విశాలాంధ్ర-అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలు వుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి ఆలయా నికి సహాయ కమిషనర్‌గా ఖర్రె ద్దుల రేఖను నియమించారు. ఆమె శనివారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వేదపండితులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దాచేపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - దాచేపల్లి : స్థానిక ఇందిరా నగర్ కాల నీలో శనివారం రవీంద్ర (40) అనే వ్యక్తి తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పంచ నామా నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఖాజావలీ చెప్పారు.

## కేసానపల్లి ఆశ్రమంలో ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర - దాచేపల్లి : గ్రామీణ మండలం కేసానపల్లిలోని శ్రీరామానంద యోగేశ్వర ఆశ్రమంలో శనివారం పౌర్ణమి నాడు శ్రీ బ్రహ్మం గారి ఆరాధన మహోత్సవం నిర్వహించారు. గోపిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## అంకితభావంతో పని చేయాలి: పీఆర్కే

విశాలాంధ్ర-రెంటచింతల: మండలం లోని వివిధ గ్రామాలలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పార్టీ బలోపేతానికి నూతన మండల కమిటీ అంకితభావంతో కృషి చేయా లని పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల నూతన కమిటీ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, సభ్యులుగా ఎన్నికైన వారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ వైస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాజకీయ పార్టీ లకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాలను అంద చేయగా ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన సూపర్ సిక్స్ పేరిట పేద ప్రజలందరినీ మోసం చేసిన విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒక్క అవకాశం ఇస్తే మీ కుటుంబాలకు మేలుచేస్తానని చెప్పిన అప్పటి సీఎం జగన్ అన్నమాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారి జీవితాలలో కొత్త వెలుగులు తీసుకువచ్చారని గుర్తు చేయాలన్నారు. జగనన్న పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను గెలి పించుకుందామని ప్రజలను చైతన్యవం తులను చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మా రెడ్డి మర్రెడ్డి,యేరువ షో రెడ్డి,పి. సంపూర్ణమ్మ, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, చల్లా మట్టారెడ్డి, ఏరువ శౌర్రెడ్డి, శీలం అంజయ్య, కె. మర్రెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

## విశ్వ సాయి విజయభేరి

విశాలాంధ్ర - వినుకొండ : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలో విశ్వసాయి విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఎంపీసీ, బైపీసీ , ఎంఈసి, సీఈసీ విభాగాలలో అత్యుత్తమ మార్కులు సాధించామని అన్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో పాస్ పర్సంటేజ్ లో రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకున్న విశ్వసాయి జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి. అక్షిత 465/470 టౌన్ ఫస్ట్ , డి ఉష్ణశ్రీ 464/470 టౌన్ సెకండ్. బైపిసి మొదటి సంవత్సరం విభాగంలో జే అభిజ్ఞ 434/440 (స్టేట్ సెకండ్ )( టౌన్ ఫస్ట్). సీఈసీ విభాగంలో 1.షేక్ రిజ్వాన 458/500. ఎంఎసి విభాగంలో డి. చంద్రిక 315/500. ఎంపీసీ సీనియర్ ఇంటర్ విభాగంలో దోసపాటి వైష్ణవి 986/1000 (టౌన్ సెకండ్), పి శ్రీవాణి 984/1000. బైపిసి సీనియర్ ఇంటర్ విభాగములో కే. వైష్ణవి 917/1000. ఎంఇసి సీనియర్ ఇంటర్ విభాగంలో ఆ.ఉమామహేశ్వరి 773/1000. సీఈసీ సీనియర్ ఇంటర్ విభాగంలో ఆర్. పవిత్ర 811/1000. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవల్లి, పావని, వైస్ ప్రిన్సిపాల్ టి.వెంకట్రావు, వీరితోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో కాకతీయ జూనియర్ కళాశాల పెదకూరపాడు విద్యార్థుల విజయ దుందుభి మోగించారు. ప్రకటించిన ఫలితాల్లో వి నందిని సెకండ్ ఎంపీసీ 982, ఎస్.కె హుస్సేన్ బి 973, బి నవ్య సెకండ్ బైపిసి 973 .ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎస్ కే .ఆయేషా బేగం ఫస్ట్ ఎంపీసీ 461, వై హర్షవర్ధన్ ఫస్ట్ ఎంపీసీ 460, షేక్ హనీఫ్ ఫస్ట్ సీఈసీ నందు 472 మార్కులు సాధించారు, ఈ విద్యార్థులను కళాశాల డైరెక్టర్ ఎస్ సాంబశివరావు , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దీవి లలిత బాబు, కళాశాల ప్రిన్సిపల్ ఈ అశోక్ బాబు అధ్యాపకులు అభినందించారు.

## ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎండూరి నాగరాజు

విశాలాంధ్ర-దుర్గి: ఎంఆర్పీఎస్ మండల నూతన అధ్యక్షుడుగా దుర్గి గ్రామానికి చెందిన ఎండూరి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం కారంపూడి గ్రామంలో జరిగింది. ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు మాదిగ విచ్చేశారు. ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అధ్యక్షులను నియమించారు. దుర్గి మండలం ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షునిగా ఎండూరి నాగరాజ్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దుర్గి మండలం ఎంఆర్పిఎస్ అధ్యక్షునిగా ఎన్నికైన నాగరాజు మాదిగ గారికి దుర్గి మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## కిశోర బాలికలకు పోషకాహారం అందించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఐసిడిఎస్ సూపర్వైజర్ బాల త్రిపుర సుందరి మండల పరిధిలోని జల్లాలపురం గ్రామం లో శనివారం కిశోర బాలికలకు తల్లులకు రక్తహీనతలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాలసుందరి దేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కిషోర్ బాలికలకు ఆరోగ్యంగా ఉండాలంటే రక్తహీనతలు పరీక్షలు పోషకలుగా కూడిన ఆహారాన్ని అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అంగన్వాడిలో చదువుకునే చిన్నారులకు కోట్లాది రూపాయలు వెచ్చించి పోషకలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని అన్నారు. ముఖ్యంగా అంగన్వాడి కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించి రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని, అవసరమైతే పై అధికారులతో సూచన సలహాలు తీసుకొని అవసరం ఉందన్నారు. చిన్నారులు తల్లులు కిషోర్ బాలికల విషయంలో ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మాలతి, మేరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దాచేపల్లి విద్యార్థుల పోటా పోటీ ఫలితాలు

విశాలాంధ్ర - దాచేపల్లి : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో దాచేపల్లి విద్యార్థులు పోటా పోటీ ఫలితాలు సాధించారు. శ్రీ వికాస్ జూనియరు కళాశాలలో ప్రథమ సంవ త్సరంలో 182 మందికి 175 మంది, ద్వితీయ సంవత్సరంలో 160 మందికి 154 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో ఎంపీసీ విభాగం ప్రథమ సంవత్సరం యామినీ ప్రియ 470 కు 465, షేక్ జానీబాషా 463, ద్వితీయ సంవ త్సరంలో అఖిల కీర్తన 1000 కి 989, ఆతుకూరి వేద వర్షిణి 987 మార్కులు సాధించారు. నోబుల్ సాయి జూని యరు కళాశాలలో ప్రథమ సంవత్స రంలో 110 కి 100 మంది, ద్వితీయ సంవత్సరంలో 90 కు 82 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో మొదటి సంవత్సరం విద్యార్థి జయవరపు శివరాజేష్ 463, రెండో సంవత్సరం విద్యార్థి వల్లెంకొండ చిన్న మల్లికార్జున్ 980 మార్కులు వచ్చాయి. ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరం 104 మందికి 89 మంది, రెండో సంవ త్సరం 78 కి 71 మంది ఉత్తీర్ణుల య్యారు. వారిలో ద్వితీయ సంవత్స రంలో షేక్ నజ్మా 980, సౌమ్య 966, మౌనికా రెడ్డి 964 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియరు కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 110 కి 25, ద్వితీయ సంవత్సరం 50 కు 33 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో బైపీసీలో దేవరశెట్టి చిన్మయి సీతకు 971, ఎంపీసీలో ప్రభాస్ కు 408 మార్కులు వచ్చాయి.

## మసీదు అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-దాచేపల్లి : నారా యణపురంలో ఉన్న రైలు పేట మదీనా మసీదు అభి వృద్ధికి నూతన కమిటీ నేతలు శ్రీకారం చుట్టారు. తాజాగా అవసరమైన పనులు చేయడానికి తగిన చర్యలు తీసు కుంటున్నారు. దాతల సహకారంతో నిర్మాణ పనులు చేపట్టారు. ముందుగా నడికూడి పారిశ్రామికవాడకు చెందిన ముగ్గు మిల్లు వ్యాపారి సయ్యద్ సైజాన్ రూ. 80 వేలు శనివారం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ లాలా అహమ్మద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ వలీ, ఉపాధ్యక్షుడు షేక్ బుడే సాహెబ్, కార్యదర్శి అమీర్ బాషా, మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గీతాంజలిలో బ్యూటీ కాంటెస్ట్

విశాలాంధ్ర - వినుకొండ : గీతాంజలి విద్యాసంస్థల ఆధ్వ ర్యంలో బ్యూటీ విత్ బ్రెయిన్ కాంటెస్ట్ 2024-25 నిర్వహించారు. వినుకొండ గీతాంజలి రెసిడెన్షియల్ క్యాంపస్‌లో ఏర్పాటైనా బ్యూటీ విత్ బ్రెయిన్ కాంటెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు వారి యొక్క ప్రతిభ పాటవాలను చూపారు. మంచి మనసుతో అభిమానించి ఆదరిస్తారని ఈ చిన్న ప్రయత్నం సర్వదా సమాజ శ్రేయస్సును కోరుతూ నేటి విద్యా విధానాలకు అనుగుణంగా మంచి ప్రమాణాలతో విద్యను అందిస్తున్న సమాజానికి, ప్రజలకు సర్వదా గీతాంజలి విద్యాసంస్థలు రుణపడి ఉంటుందని ఆశిస్తూ మా సమస్త శ్రేయోభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని గీతాంజలి విద్యాసంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

## కృష్ణవేణి విజయ బావుటా

విశాలాంధ్ర - వినుకొండ : శనివారం ప్రకటించిన 2025 ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు విజయ భేరి మోగించినట్లు ప్రిన్సిపాల్. ఎం.వి. ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీనియర్ ఇంటర్ ఏ.వి.ఎన్ ప్రజ్ఞా 987/1000, జి నరేంద్ర 984,పి. లక్ష్మి భవాని 979, జి. శృతి 975, బైపీసీ విభాగంలో డి. నాగ తేజశ్రీ 982, ఎం. వాగ్య నాయక్ 972 , సి .ఇ. సి ఎస్. శ్రీలక్ష్మి 942,కె. హరికా 940, జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎస్.కె సమీనా 465/470,జి.వి యామిని 465, ఎస్.కె గౌస్ బాబు 464, ఎస్.కె. సుహానా తస్లీమ్ 463, సిహెచ్. హసీనా 463,ఎ. మోక్షజ్ఞ 463,సిహెచ్. అస్మా 461, పి. నందిని 460, జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్. అమృతా 432/440, ఎస్.కె. షీమా కౌసర్ 431/440, జూనియర్ సిఇసి విభాగంలో ఎస్. జయరామ్ 470/500, పి. జాన్ వెస్లీ 464/500 ఎస్.కె. అమీషా 453/500 జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ చూపిన విద్యార్థులను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి మెడల్స్ అందజేశారు. కళాశాల డైరెక్టర్ బి.లింగారావు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల

విశాలాంధ్ర-దుర్గి: ఇంటర్‌లో మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యర్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె వేణు మాట్లాడుతూ దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల పల్నాడు జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**విశాలాంధ్ర-తాడేపల్లి :** ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను కూటమి నాయకులు శనివారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. 12వ వార్డులో అద్దంకి చంద్రశేఖరరావుకి రూ.91,151 చెక్కు, అలాగే 13వ వార్డు చెందిన మేకల పూజకి రూ.1,10,000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు షేక్ దుబాయ్ మస్తాన్, 13వ వార్డు అధ్యక్షుడు కాకమన్ కుమార్, మంగళగిరి మైనార్టీ కమిటీ నాయకులు షేక్.సైదా, పట్టణ మైనార్టీ నాయకులు ఇంతియజ్, మైనార్టీ అధ్యక్షుడు షేక్. చాంద్‌భాష, పట్టణ కార్య నిర్వహన కార్యదర్శి శక్తాలురు శ్రీను, షేక్.బాజీ, ఈమని శివనాగేశ్వరావు, బబ్లు, శీను, తదితరులు పాల్గొన్నారు.

## 13న చంద్రశేఖరరావు జయంతి

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** డాక్టర్ వి.చంద్రశేఖర రావు జయంతి-పురస్కార సభ ఈ నెల 13న సాయంత్రం 6 గంటకు గుంటూరు బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయం కొరటాల భవన్‌లో జరుగుతుందని డాక్టర్ వి.ప్రసూన ఒక ప్రకటనలో తెలిపారు. కలుంకూరి గుట్ట కథాసంపుటి వెలువరించి తెలుగు కథకు కొత్త చేర్పును అందించిన యువ కథాకెరటం కేవీ మేఘనాధ్ రెడ్డి ఈ పురస్కారం అందుకోబోతున్నారని చెప్పారు. అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించే ఈ సభలో ఏకే ప్రభాకర్, వాసిరెడ్డి నవీన్, కందిమళ్ళ శివప్రసాద్, కాట్రగడ్డ దయానంద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**విశాలాంధ్ర-తాడికొండ :** ఈ నెల 14న పొన్నెకల్లు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి జరగనుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సభా ప్రాంగణం, హెలిపాడ్, అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జేసీ భార్గవ తేజ శనివారం సందర్శించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డీపీఓ నాగ సాయికుమార్, డీఎల్పీఓ కందిమల్ల శ్రీనివాసరావు, ఆర్డిఓ కె.శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.సమతా వాణి తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం.. రాజ్యాంగానికి విరుద్ధం

**విశాలాంధ్ర-మంగళగిరి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛను హరించే విధంగా ఉందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నిరసన ర్యాలీ జరిగింది. మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వర రావు, నాన్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ మహమ్మద్ యూసఫ్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగానికి విరుద్ధమని ఆయన అన్నారు. దేశంలోనే ఏ మతానికో, కులానికో మోదీ అనుకూలం కాదని, దేశాన్ని దోచుకునే గుజరాత్ పెట్టుబడుదారులకు అనుకూలమని వారు విమర్శించారు. మైనార్టీలను ఉద్ధరిస్తామని అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం మైనార్టీల హక్కులను హరిస్తూ దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ పేరుతో దేశంలో ఉన్న ఆస్తులన్నీ ఆదాని, అంబానీలకు ధారాదత్తం చేయడమే ప్రధానమైన కుట్రలో సవరణ ఒక భాగమని ధ్వజమెత్తారు. హిందువుల పరిరక్షణ పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ రానున్న రోజుల్లో క్రైస్తవుల, హిందువుల ఎండోమెంట్ యాక్ట్‌పై దాడులు జరిగే అవకాశం ఉందని వారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు పోరాటానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఉయ్యాల సత్యనారాయణ, దొడ్డి ఈశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, రంగా, ధను, బేగ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపై విమర్శలు చేస్తే ఊరుకోం : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-మాచర్ల :** నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పై మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పల్నాడు అభివృద్ధికి ఎంపీ లావు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి, అహర్నిశలు పాటుపడుతుంటే ఆయనపై విష ప్రచారం చేస్తూ.. బురద రాజకీయాలకు తెర తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెర్రి వాగు జలాలను రైతులకు ఇవ్వకుండా దగా చేసి, స్వగ్రామమైన కండ్లకుంటలో నీటి వ్యాపారం చేసే దౌర్భాగ్యుడవైన నీవా శ్రీకృష్ణదేవరాయులను విమర్శించేది అని ప్రశ్నించారు. వరికపూడిశెల పూర్తి చేయకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న నీవు..ఏ మొహం పెట్టుకొని రాజకీయం చేస్తున్నావని మండిపడ్డారు. ఐదేళ్లలో నువ్వు చేసిన అవినీతి దందాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ పిన్నెల్లికి జూలకంటి సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ విద్యార్థుల ప్రభంజనం

**విశాలాంధ్ర- మంగళగిరి :** ఇంటర్ పరీక్ష ఫలితాలలో శ్రీ బాలాజీ జూనియర్ కాలేజీ విద్యార్థుల అద్భుతమైన విజయాలు సాధించారని ఎస్.ఉమా మహేశ్వరరావు తెలిపారు. మంగళగిరి నగర పరిధిలోని రత్నాల చెరువులో గల శ్రీ బాలాజీ జూనియర్ కాలేజ్ విద్యార్థులు విద్యా ప్రభంజనం సీనియర్ ఎంపీసీ విభాగంలో వెంకటేశ్వరరావు 985 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హిమ నాగబిందు 464 మార్కులు సాధించారు. అధ్యాపక సిబ్బందికి తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## నేడు ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

**విశాలాంధ్ర-మంగళగిరి :** నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన జరుగనుంది. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది.

## ఆర్క అఖండ విజయం

**విశాలాంధ్ర-గుం టూరు సిటీ:** ఇంటర్ ఫలితాలలో ఆర్క విద్యార్థులు అఖండ విజయం సాధించారని ఆర్క విద్యాసంస్థల డైరెక్టర్లు వెంకట ప్రసాద్, మల్లిఖార్జున రెడ్డి, అనిల్ కుమార్, వాసుబాబు, డీన్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో జూనియర్ ఇంటర్‌లో 98శాతం ఉత్తీర్ణతను, సీనియర్ ఇంటర్ ఫలితాలలో 99.2శాతం ఉత్తీర్ణతను సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో సీహెచ్ వెంకట లక్ష్మి రూప 470 మార్కులకు 465 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. 18 మంది విద్యార్థులు 460కి పైగా, 35 మంది 450కి పైగా మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపీసీ విభాగంలో బి.రూపేశ్వరి బాయ్, నైఫిన్ నైల 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించారని, 430 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు 9 మంది ఉన్నారన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో సీహెచ్ శ్రీగాయత్రి, పి.యశస్విని 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించాని, 980 మార్కులు పైబడి 49 మంది ఉన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో డి.అక్షయ రెడ్డి 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించారని, 980 మార్కులు పైబడి 28 మంది ఉన్నారన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యున్నత ఫలితాలు సాధించుటకు ఒత్తిడి లేని విద్యా విధానమే కారణం అని ఆర్క చైర్మన్ తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీవిద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

# ఎరుకుల జాతి కులదైవం, గుండెచప్పుడు 'ఏకలవ్యుడు'

### విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బూర్ల

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ఎరుకుల జాతి కులదైవం, గుండెచప్పుడు ఏకలవ్యుడని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. భారతదేశ ఇతిహాస చరిత్రలో గిరిజన సంస్కృతిలో ఆవిర్భవించిన గొప్ప త్యాగ పురుషుడు, పోరాటయోధుడు ఏకలవ్యుడు ఎరుకల సామాజిక వర్గంలో ఉద్భవించటం ఆ సమాజానికి వర్తమాన భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకుడని కొనియాడారు. జై ఏకలవ్య అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్డు నగరాలు ఐడి హాస్పిటల్ రామచంద్ర బ్రదర్స్ ఫర్నిచర్స్ ఎదురు ఏకలవ్యుని విగ్రహావిష్కరణ ఉత్సవం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. తొలుత గోరంట్ల సెంటర్ నుండి అమరావతి రోడ్డు వరకు భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎరుకల సమాజ సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేస్తున్నదన్నారు. తూర్పు ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ రాజకీయంగా గిరిజనుల ఎదుగుదలకు సంఘటితంగా వర్గాలకతీతంగా కలిసికట్టుగా నడవాలని కోరారు. శాసనమండలి సభ్యులు కుంభ రవిబాబు మాట్లాడుతూ గిరిజనుల రిజర్వేషన్లు ఆరు శాతం రాష్ట్రవ్యాప్తంగా కచ్చితంగా అన్ని స్థాయిలలో అమలు చేసేలా కృషి జరగాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన అభివృద్ధి సంఘం అధ్యక్షులు మేడ లక్ష్మయ్య మాట్లాడుతూ గోరంట్ల నగరాలు ప్రాంతంలో 500కు పైగా ఎరుకల కుటుంబాలు ఉన్నాయని, రెండు దశాబ్దాలుగా అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో విద్యా అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఏఎస్పి కుంభ కోటేశ్వరరావు, అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షులు ఉయ్యాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి తోకల పాపారావు, సహాయ కార్యదర్శి మేడ బ్రహ్మయ్య, కార్యనిర్వహాక కార్యదర్శి తోకల రామకృష్ణ, కోశాధికారి కుంభ ఏడుకొండలు, గౌరవ అధ్యక్షులు మేడ హనుమంతరావు, ముఖ్య సలహాదారు, కుంభ వెంకటేశ్వర రావు , సలహాదారులు మేడ నాగేశ్వరరావు, కుంభ వెంకట్రావు, కుంభ సురేష్, కార్యవర్గ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ నూకవరపు బాలాజీ పాల్గొన్నారు.

పురపరిపాలన శాఖ
**వినుకొండ పురపాలక సంఘం**
'ఇ-ప్రొక్యూర్‌మెంట్' టెండరు నోటీసు

నిట్ నెం :59/2025/ఇ1 తేది : 03-04-2025

(1) **పనిపేరు :** వినుకొండ పురపాలక సంఘంనకు సంబంధించి 33 నెం.ల పనులకు సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలువబడుచున్నవి. (2) 32 నెం.ల పనులకు సంబంధించి టెండర్లు స్వీకరణకు **చివరి తేది / సమయం 16-04-2025, సాయంత్రం 4.00గం॥ల వరకు.** (3) 1 నెం. పనికి (కన్సర్‌వేన్సీ సామానులు సప్లయి చేయు పనికి) సంబంధించి టెండర్లు స్వీకరణకు చివరి తేది/ సమయం, **19-04-2025** సాయంత్రం **4.00** గం వరకు (4) సంబంధిత మున్సిపల్ కమిషనర్ పేరు : శ్రీ యమ్. సుభాష్ చంద్రబోస్, కమీషనరు, వినుకొండ పురపాలక సంఘము, ఫోన్ నెం. **08646-273656,** మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీరు, వారి సెల్ నెం. **7093403724.** తదుపరి వివరములను http://tender.apeprocurment.gov.in వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

కమిషనర్,
వినుకొండ పురపాలక సంఘం

**మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
**I.P. No. 41 / 2021**
బిట్వీన్ :
నీలం వేమయ్య పురఫ్ వెంకయ్య ...పిటీషనర్
మరియు
దాసరి సుంకయ్య వగైరాలు ...రెస్పాండెంట్లు
నోటీసు :
1)జాలి శ్రీను, S/o.తెలియదు, యస్.టి. కాలనీ, దాచేపల్లి గ్రామం(R4).
2)పి.రమేష్, S/o.తెలియదు, C/o.చిగురుపాటి సైదులు,సొసైటీ బ్యాంకు ప్రక్కన, దాచేపల్లి గ్రామం (R8).
3)షేక్ షఫి, S/o.తెలియదు,ఇందిరమ్మ కాలనీ, దాచేపల్లి గ్రామం(R9).
4)సొంటెల వెంకట్రావు, S/o.తెలియదు, రామాలయం వీధి,దాచేపల్లి గ్రామం(R11).
5)నీలంరాజు పర్వతాలు,S/o.వెంకటేశ్వర్లు, యస్.టి.కాలనీ, దాచేపల్లి గ్రామం(R13).
6)షేక్ జమాల్,S/o.తెలియదు,గోదావరి గ్రామీణ బ్యాంక్ లైను, దాచేపల్లి గ్రామం(R24).
7)శ్రీరామ్ కాటయ్య,S/o.తెలియదు,యస్.టి. కాలనీ, దాచేపల్లి గ్రామం(R25).
8)పానుగంటి బాలయ్య, S/o.తెలియదు,యస్.టి. కాలనీ, దాచేపల్లి గ్రామం(R26).
9)దాసరి కృష్ణ, S/o.తెలియదు,యస్.టి. కాలనీ, దాచేపల్లి గ్రామం(R27).
పైనెంబరు కేసులో పిటీషనరు పరిహారములను కోరుతూ కేసు దాఖలు చేసియున్నారు. పై నెంబరు కేసు ది.**16-04-2025**న కలదు. సదరు వాయిదాకు మీరు స్వయంగాగాని, మీ అడ్వకేటు ద్వారా గాని పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: **16-04-2025.**
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**డి. చెన్నయ్య,** అడ్వకేట్
**పిడుగురాళ్ళ, సెల్: 9440214833**

విశాలాంధ్ర

ఆదివారం 13 ఏప్రిల్ । 2025

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర-నరసరావుపేట: నియోజక వర్గం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నియోజకవర్గం వ్యాప్తంగా సీఎం సహాయ నిధి ద్వారా 14 మంది లబ్ధిదారులకు రూ.9,56,038ల చెక్కులను శనివారం అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన చెక్కులను తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు పాల్గొన్నారు.

## నేడు ఇస్కఫ్ జిల్లాల మహాసభలు

విశాలాంధ్ర-తెనాలి : కొత్తపేట, అతిథి హోటల్ కాన్ఫరెన్స్ హాలులో భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల మహాసభలు ఆదివారం ఉదయం 10గంటలకు ప్రారంభమవుతాయని కన్వీనర్ బొల్లిముంత కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో మూడు జిల్లాల సంఘ సభ్యులు తప్పక పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ప్రజల మధ్య స్నేహం, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక జాతీయ సంస్థ ఇస్కఫ్ అని, ఈ సంఘంలో అందరూ చేరి జాతి సమైక్యతను పెంపొందించాలని కోరారు. ఇతర దేశాలతో స్నేహ సంబంధాలు అవసరమని తద్వారా ఆయా దేశాల సాంప్రదాయాలను అందరు తెలుసుకొని పాటిస్తారని సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## 130వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తమకు చట్ట ప్రకారం న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 130 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వై.యెహోషువ, కె.ఆదినారాయణ, సిహెచ్. పిచ్చయ్య, ఎన్. సుబ్బారావు, కె. హగ్గయ్య కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవర్గ సమస్యను ప్రభుత్వం పట్టించుకొని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. గత 130 రోజుల నుండి దీక్షలు చేస్తున్న స్పందించకపోవడం దారుణమని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ స్పందించి సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, ఎం.గురవయ్య, ఎండి రహీంతుల్లా, ఇస్మాయిల్, టీ.నాగేశ్వరరావు, శివకుమారి, వి.లక్ష్మి, డి.రమణ, డి.సువర్చలాదేవి, యు.రమణ, డి.మల్లేశ్వరి, ఎం.శారద, ఈ చారమ్మ, వై.రమాదేవి, టి.దుర్గా భవానీ తదితరులు పాల్గొన్నారు.

## భోగి కోటేశ్వరరావుకు ఘన సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి శివాలయం ఆలయ కమిటీ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన భోగి కోటేశ్వరరావును టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ వారి కార్యాలయంలో పూల బోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దానబోయిన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ లకు పెద్దపీట వేశారని అన్నారు. గత 30 ఏళ్లుగా నియోజకవర్గంలో కొండవురంలోకం ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకొని పేదలకు రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను బట్టలు పెట్టి అందజేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బీసీలకు నామినేటెడ్ పదవులు కేటాయించి పెద్దపీట వేశారని అన్నారు. రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, తాడిబోయిన గోపి, నల్లగొర్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ మతోన్మాద వైఖరిని తిప్పికొడదాం : మారుతి

విశాలాంధ్ర-మాచర్ల : మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాదరావు అన్నారు. స్థానిక కొమెరా వీరాస్వామి భవన్లో శనివారం జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ అలివి గాని హామీలతో అధికారం చేపట్టిన ప్రధాని మోదీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఆయన పాలనలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. సంస్కరణల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా కొత్త పరిశ్రమలను నెలకొల్పి కార్మికుల సంక్షేమానికి పాటుపడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణకు పాల్పడటం దుర్మార్గమన్నారు. జీఎస్టీ పేరుతో రాష్ట్రాల్లో డబ్బులను దోచుకుంటున్నాడన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారాయన్నారు. వక్ఫ్ బిల్లు చట్ట సవరణ రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేయడమే అన్నారు. మోదీ నేతృత్వంలో మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నాయన్నారు. వక్ఫ్ బిల్లు చట్ట సవరణతో మైనార్టీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. దేశంలోని హిందువులు, క్రైస్తవుల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు మోదీ ప్రణాళికలు రూపొందిస్తున్నాడని పేర్కొన్నారు. అనంతరం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లులను వారు దగ్ధం చేశారు. కార్యక్రమంలో మాచర్ల, రెంటచింతల, దుర్గి, కారంపూడి సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కేతావత్ రంగనాయకులు, కాలా శివయ్య, షేక్ సైదా, నర్రా రంగస్వామి, సిహెచ్ రామయోగి, ఎం లక్ష్మయ్య, చిట్టిప్రోలు అమరేశ్వరరావు, వేముల గరటారావు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట: వక్ఫ్ బోర్డు అధికారాలను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లును వెంటనే ఉపసం హరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా 21వ రోజు నరసరావుపేట పట్టణంలో ప్రజార జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 9లక్షల ఎకరాలు కలిగిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తోందన్నారు. ముస్లింల సంక్షేమాన్ని నష్టపరిస్తే ఊరుకునేది లేదన్నారు. మోదీ అధికారంలో మైనార్టీలకు, భద్రత లేకుండా పోయిందని, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పి యువతను మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమం భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23 నుంచి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు కొనసాగుతుందన్నారు. దేశంలోని ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలకు మోదీ ప్రభుత్వం దోచిపెడుతోందని, పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం కూడా అందుబా టులో లేకుండా పోయిందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం... హామీలను నిలబెట్టుకోకపోగా, ఆర్థిక రంగాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేట్గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. దేశ ఆర్థిక పురోభివృద్ధికి ఎంతో దోహదం చేసిన ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు చర్యలు తీసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పల పాటి రంగయ్య, సిహెచ్ నాగేశ్వరరావు, అంజిరెడ్డి,బ్రహ్మయ్య, గోవింద్ రెడ్డి, సుబ్బారావు, ఏసోబు, నారాయణ, సాంసంగ్, ఎస్ కే చిన్న జాను సైదా, శ్రీధర్, రమేష్ పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-గురజాల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావుల జన్మదిన వేడుకలకు టిడిపి శ్రేణులు సిద్ధమయ్యారు. ఇరువురు జన్మదినం ఏప్రిల్ మాసం కావడంతో పెద్ద ఎత్తున వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం ఎమ్మెల్యే యరపతినేని జన్మదినం పురస్కరించుకొని గురజాల నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా గురజాల టిడిపి శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. స్థానిక ప్రధాన రహదారులలో యరపతినేని సేన, ఎన్.ఎస్.ఎం- టీమ్, జేవీఎన్ యూత్, కాపులు, ఎస్సీలు, మైనార్టీలు, నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు కాగా స్వాగత ద్వారం కూడా ఏర్పాటు చేశారు. ఈనెల 20న సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం జరుగనుంది.

## పూడికతీత పనులు వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పరిధిలో ప్రధాన ఔట్ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు వేగవంతం చేసి, వెంటనే పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తమ రోజు వారీ పర్యటనలో భాగంగా విద్యానగర్, నగరాలు, గోరంట్ల, రెడ్డిపాలెం తదితర ప్రాంతాలలో కమిషనర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్గత రోడ్లలోని డ్రైన్లలోని పూడికతీత పనులు పక్కాగా నిర్వహించాలని, వీటితోపాటు తొలగింపు పనులను ప్రత్యేక డ్రైవ్ మోడ్లో చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాకముందే నగరంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లలోని డ్రైన్లలో పూర్తిస్థాయిలో పూడికతీత పనులు పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని, డ్రైన్లపై ఉన్న ర్యాంపులను తొలగించి నూరు శాతం పూడికతీత జరగాలన్నారు. పనులు చేపట్టకముందు, జరిగిన పిదప ఫోటోలు, స్థానికుల సంతకాల వివరాలు అంచనాలతో పొందుపరచాలన్నారు. స్థానికులకు అసౌకర్యం కలుగకుండా తొలగించిన పూడికను వెంటనే తరలించాలన్నారు. డ్రైన్ ఎండ్ వరకు పూడిక తీసేలాగా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి సిఫారసు చేసిన వాటికే బిల్లులు చెల్లింపులు ఉంటాయన్నారు. సిల్ట్ తొలగింపు పనులను ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో చేయాలన్నారు. నగరంలో చెత్తకుప్పలు తొలగింపులో జాప్యం జరుగుటపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, గత వారం నుంచి నైట్ శానిటేషన్ ద్వారా ప్రధాన రోడ్ల స్వీపింగ్ పనులు ప్రారంభించామని, వార్డులలో ఉన్న చెత్తకుప్పలు కనపడకుండా ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. అనంతరం విద్యానగర్లో భవన నిర్మాణ ఓసీలను పరిశీలించారు. పర్యటనలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, ఏసీపీ రెహమాన్, ఎస్ఎస్లు సోమశేఖర్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పాసులు పునరుద్ధరించండి

### డీఆర్ఎంకు ఏపీయూడబ్ల్యూజే వినతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇచ్చే రైల్వే పాస్ను పునరుద్ధరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే నాయకులు గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణ సేన్ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీలలో 50 శాతం రాయితీ ఇచ్చేవారని, కొవిడ్ సమయంలో దానిని రైల్వే సైట్లలో తాత్కాలికంగా నిలిపివేశారని నాయకులు డీఆర్ఎం దృష్టికి తెచ్చారు. దానిని పునరుద్ధరించి జర్నలిస్టులందరికీ పాస్ ఇవ్వాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, సీనియర్ జర్నలిస్టులు ఏవీడీ శర్మ, ఎం.మధు, బి.వెంకటేశ్వరావు, పవన్, కార్తీక్, కోటేశ్వరరావు, ఉదయ్, బాపట్ల పవన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ద్వంద వైఖరి వీడాలి: హుస్సేన్

విశాలాంధ్ర-గురజాల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ విషయంలో మాటతీరు ద్వంద్వ వైఖరిగా ఉందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో హుస్సేన్ మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ రేట్లు పెంచం, చార్జీలు తగ్గిస్తాం అంటూ తెలిపిన సీఎం చంద్రబాబు నేడు విద్యుత్ రేట్లు పెంచడం దారుణం అన్నారు. విద్యుత్ బిల్లులు షాక్ కొట్టే రోజులు వచ్చాయన్నారు. ప్రతిపక్షంలో అలా మాట్లాడటం, అధికారంలో ఇలా మాట్లాడటం తగదన్నారు. ఇకనైనా విద్యుత్ ఛార్జీల విషయంలో కూటమి ప్రభుత్వం పునరాలోచించాలన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న 'కొంగర లక్ష్మణ్'

విశాలాంధ్ర-పెదకాకాని : సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ చేతుల మీదుగా పెదకాకాని విశాలాంధ్ర విలేకరి కొంగర లక్ష్మణరావు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు. శనివారం తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉత్తమ జర్నలిస్టులకు అవార్డుల ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, యూనియన్ నాయకులు మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్, ప్రధాన కార్యదర్శి బోడపాటి సుబ్బారావు, ట్రెజరర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

## ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ ప్రభంజనం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారన్నారు. కార్యక్రమంలో వడ్లమూడి, గుంటూరు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జె.మోహనరావు, వై.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## ప్లస్ టు పాఠశాలలో చోరగుడి బాలికదే హవా

**విశాలాంధ్ర - పమిడిముక్కల :** మండలంలో ప్లస్ టు పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( పమిడి ముక్కలు) చోరగుడి ఉన్నత పాఠశాల లు ఉండగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా మొత్తం 11మంది హాజరు కాగా ఫలితాల్లో చోరగుడి పాఠశాల బాలికే ఉత్తీర్ణులైనట్లు అధికారులు తెలిపారు. పమిడిముక్కల పాఠశాల ( బాలికలు) లో ఆరుగురు హాజరు కాగా ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు, చోరగుడి పాఠశాల (కో-ఎడ్యుకేషన్) లో 11 విద్యార్థులు ఉండగా ఒకరు పాఠశాలకు రావటంలేదని మిగిలిన 10 మందిలో ఒక్క విద్యార్థిని కస్వర్ రబాబ్ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## కస్తూరిబా గాంధీ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో

## మొదటి సంవత్సరం 81శాతం, ద్వితీయ సంవత్సరం 84శాతం ఉత్తీర్ణత

**విశాలాంధ్ర - గంపలగూడెం :** కస్తూరిబా గాంధీ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలు లో మొదటి సంవత్సరం 36 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి శుక్రవారం తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం 32 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 84 శాతంఉత్తీర్ణత సాధించి నట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. మొదటి సంవత్సరంలో ఎన్ .గాయత్రి 470 మార్కులకు గాను 436 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో కే. శాంతి 1000 మార్కులకు గాను 884 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి తెలియజేశారు.

## కృష్ణాజిల్లాలో మొదటి మూడు స్థానాల్లో

## నిలిచిన విద్యార్థులు వీరే

**విశాలాంధ్ర - కూచిపూడి :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలల్లో కృష్ణాజిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు వివరాలను ఆర్.ఐ.ఓ. పి. సాల్మన్ రాజు (మచిలీపట్నం) శనివారం ప్రకటించారు. వారిలో మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థిని ఏ బాలా త్రిపుర సుందరి 980/1000సాధించి మొదటి స్థానంలో నిలవగా, మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపిసి విద్యార్థి కంచర్ల మురళీధర్ 973/1000 మార్కులతో రెండవ స్థానంలో, అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కే మేఘన సంధ్య బైపీసీ గ్రూపులో 954/1000, ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని వి వరలక్ష్మి ఎంపీసీ గ్రూపులో 954/1000 మార్కులతో మూడో స్థానాన్ని సాధించారని పేర్కొంటూ వారిని పత్రికా ముఖంగా అభినందించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలో

## జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ ప్రభంజనం

**విశాలాంధ్ర - తిరువూరు :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తిరువూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ విద్యార్థులు మార్కులు ప్రభంజనం సృష్టించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనివారం వెలువడిన పరీక్ష ఫలితాలు వివరించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ తిరువూరు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో హై స్కూల్ ప్లస్ విద్యార్థినులు ఎంపీసీ 5/5 , బైపిసి 11/15 ఎంపీసీ లో 100% బైపిసి 73% ఉత్తీర్ణత సాధించారు ఎంపీసీలో కొల్లి శ్రీలేఖ 893/1000 ఫిజిక్స్ 60/60, మ్యాథ్స్ 2%దీ% 75/75 సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచింది.నిడిగొండ త్రివేణి 738/1000, జి .మహిత 719 /1000, ఏ .కీర్తి 671/1000 సాధించారు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో నిడిగొండ లావణ్య 422/470, పుల్లారెడ్డి సుస్మిత 419/470 మ్యాథ్స్‌లో 141/150 సాధించింది, డి.గీతిక 371/470 జె.మాధురి 369/470, ఎం భార్గవి 324/470 మార్కులు సాధించారు.బైపిసి విభాగంలో పి .నాగ నిఖిత 297/440 మార్కులు సాధించింది.మొదటి సంవత్సరం ఎంపీసీఫలితాల్లో 73% ఉత్తీర్ణత శాతం.ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ 100%. బైపిసి 73% ఉత్తీర్ణత శాతం గాను వచ్చినట్లు హైస్కూల్ ప్లస్ నుంచి ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రాజు వివరించారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలను ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో విశ్వశాంతి విద్యార్థిని

## తుమ్మలచెర్ల హారిక టౌన్ ఫస్ట్

**విశాలాంధ్ర - ఉయ్యూరు :** శనివారం ప్రకటించబడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక విశ్వశాంతి జూనియర్ కళాశాలకు చెందిన తుమ్మలచెర్ల హారిక ఎంపీసీ గ్రూపులో 989 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచింది. చిన్నప్పటినుండి చదువులో చురుకుగా ఉండే హారిక పదవ తరగతి పరీక్షల్లో 589 మార్కులు సాధించి ప్రతిబి కనబరిచిందని, ఇటీవల జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో 99.89 ర్యాంక్ సాధించి సాధించిందని పలుపోటి పరీక్షల్లో కూడా ఆమె ప్రతిభ కనబరుస్తూ వస్తోందని విశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదాల సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు హారికను పలువురు అభినందించారు .

# ఇంటర్మీడియట్ ఫలితాలలో "శారద విద్యాసంస్థల" విజయ కేతనం

**విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ :** శనివారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాలలో శారద విద్యాసంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారు. జూనియర్ యమ్.పి.సి విద్యార్థులు ఐ. ప్రగ్న -466/470, వి. శృతి -465/470, పీ వి ఎస్ఎస్ వర్షిని, ఎం దేవ హర్షిని -465/470, జె. శ్వేతా సిహెచ్ శ్రీనిధి -465/470. జూనియర్ బై.పి.సి విద్యార్థులు ఐ. నమ్రత -436/440, యమ్ కృష్ణ ప్రశాంత్ 434/440, కె.గాయత్రి - 433/440, షేక్ అఫియా సఫీన్ 433/440 మార్కుల ఉత్తీర్ణతో, జూనియర్ ఇంటర్లో మంచి మార్కులతో విజయం సాధించారు. సీనియర్ విద్యార్థులు కె. యక్షిత - 989/1000, జి. రసజ్ఞ - 989/1000, వి స్వీకృతాంజలి - 987/1000, బి శ్రావణి- 987/1000, యశస్విని - 984/1000, టి. శేష సాయి 984/1000, గణేష్ - 984/1000, దీన్దాయాల్ రేవంత్ 984/1000,బి. నాగదీపిక 983/1000, కె.వర్షిక 983/1000 మార్కుల ఉత్తీర్ణతతో సీనియర్ ఇంటర్లో మంచి మార్కులతో విజయం సాధించారు. ఇప్పటి పోటీ ప్రపంచంలో మంచి మార్కులు సాధించాలంటే విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లితండ్రుల పాత్ర ఎంతో ఉండాలని, పరిమిత విద్యార్థులతో ఇంటర్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఇంత మంచి ప్రతిభ చూపడంలో విద్యార్థులు చాలా గర్వకారణంగా ఉందని శారద విద్యాసంస్థల చైర్మన్ డా? వై రమేష్ బాబు అన్నారు. విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. మేనేజింగ్ డైరెక్టర్ వై శారదాదేవి మాట్లాడుతూ, ముందుగా ఎప్పుడైనా విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించాలని వారి అభివృద్ధికి దోహదపడాలని అటువంటి విషయంలో తమ విద్యాసంస్థలు విద్యార్థులకు చక్కని ప్రణాళికలతో, మారుతున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా క్రమబద్ధమైన వారాంతపు మరియు మాసాంతపు ప్రణాళికలను వేస్తూ విద్యార్థులకు ఎంతో సులభతరంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునే అవగాహనను కల్పిస్తున్నామని, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో స్టడీ అవర్స్, పర్సనల్ కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలను సూచించే ఆలోచనలను, సూచనలు తెలిపే సమావేశాలను నిర్వహిస్తూ వారికి మంచి మార్కులు సాధించే ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించడంలో సఫలీకృతం అయ్యామన్నారు.

క్రమ శిక్షణ ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా శారద విద్యా సంస్థలు పని చేస్తున్నాయని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి కనబరచి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఆదనపు శిక్షణ అనగా ఇ-హబ్ . మై క్లాస్ బోర్డు లాంటి వాటితో పిల్లలకు సాంకేతిక పరిజ్ఞా నాన్ని కూడా అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించా మని కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్. కె ప్రసాద్ తెలిపారు. పరీక్షలపై భయంపోగొట్టేందుకు వారం తపు, మాసాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నామని విద్యార్థులందరికి సబ్జెక్టులపై అనుమానాలను ఆయా సబ్జెక్టు అధ్యాపకులతో నివృత్తి చేస్తూ, విద్యార్థుల పరీక్షా ఫలితాలను ఎప్పటికప్పుడు సమాచారాన్ని తల్లితండ్రులకు తెలుపుతూ తల్లితండ్రుల సమావేశాలను ఏర్పాటు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును రూపొందించే మంచి విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని కళాశాల జి.యమ్ జి.వి.రావు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**విశాలాంధ్ర-గుడివాడ :** స్థానిక అంబేద్కర్ భవన్‌లో జిల్లా ఆదిమాంధ్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకని పలు కార్యాక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. స్థానిక రాజేంద్ర నగర్‌లోని అంబేద్కర్ భవనంలో ఉదయం 10గం॥30లకు అంబేద్కర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి, సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని దళిత సంఘాల నాయకులు అన్ని వార్డులో అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళ్ళు అర్పించి అనతరం అంబేద్కర్ భవనం వద్దకు రావలని తెలిపారు. సాయంత్రం పట్టణంలో జరిగే ర్యాలీలో పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దళిత నాయకులు తంటేపూడి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర సెక్రటరీగా 'నామ'

**విశాలాంధ్ర - పెదపారుపూడి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ రాష్ట్ర విభాగం సెక్రెటరీగా పెద పారుపూడి మండలం దూళ్లవాని గూడెంకు చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యులు, సీనియర్ రాజకీయ వేత్త, నామ వెంకటేశ్వర రావు ను పార్టీ కేంద్ర కార్యాలయం ద్వారా వైసిపి అధి నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్త ర్వులు జారీ చేసినట్లు నామ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకముతో నన్ను ఎంపిక చేసిన జగన్మోహన్ రెడ్డికి, అందుకు సహకరించిన పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీని బలోపేతం చేయడానికి తన శక్తికి మించి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నామా వివరించారు.

## విజయ విద్యార్థుల ప్రభంజనం

**విశాలాంధ్ర - చల్లపల్లి :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి విజయ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తాచాటారు. సీనియర్ ఇంటర్లో డొక్కు లక్ష్మీప్రియాంక (ఎంపీసీ.. ఈఎం) 990 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. మునగాల తేజస్విని 989, తుపాకుల లోకవ్యశ్రీ 988, పడవల శ్రీసత్యప్రియ 986, మామిడి ఎల్వివెన్.సాయిలక్ష్మి 985, బాస జ్యోత్స్న 984, నారంశెట్టి రక్షిత 983, కొండిశెట్టి సాయిబాబు 982, సీఈసీలో వంగర పావని 965 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్ లో 470 మార్కులకు గాను బుస్సా భార్గవి, ఇంటి తేజస్విని, టేకు అఖిల్ల 464 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. కొడాలి కార్తీక్ 463, ఓలేటి భవ్యశ్రీ, మిరియాల వైష్ణవి, గంజాల జ్యోత్స్న, కొడాలి అభిచరణ్ 461 మార్కులు, డొక్కు కీర్తన, ఈడె రమ్యశ్రీ, ఇస్లావత్ జయకిరణ్ నాయక్లు 460 మార్కులు సాధించారు. మల్లవోలు ప్రజ్ఞ సీఈసీలో 500 మార్కులకు 481 మార్కులు సాధించింది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను 12ఛిఇజూ0 కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్స్ షేక్ అబ్దుల్ రహీమ్, పెమ్మసాని రమేష్ బాబు అభినందించారు.

## మారెమ్మ తిరునాళ్లు ప్రారంభం

**విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్:** పుట్రేలలోని శ్రీమారెమ్మ అమ్మవారి తిరునాళ్లు శనివారం నుంచి ప్రారంభమైనట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి వి.డి.ధన దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 6గంటల నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమై, బుధవారంతో ఇవి ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు. 13వ తేదీన అమ్మవారి గ్రామోత్సవం, రథోత్సవం, పెద్దఎత్తున అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. భక్తులంతా పాల్గొని ఈ తిరునాళ్లను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఇంటర్‌లో త్రివేణి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇంటర్ ఉత్తీర్ణతలో త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, సీనియర్ ఇంటర్‌లో 97శాతం, జూనియర్ ఇంటర్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాపతు సీతారామిరెడ్డి తెలిపారు. సీనియర్ ఎమ్‌పీసీలో 1000కి ముస్కాన్ 983 మార్కులు, ఎస్.మౌనిక 965 మార్కులు సాధించి ప్రతిభ చూపినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంఫీసీలో పీ.జ్యోత్స్న 955 మార్కులు, నజీరున్నీసా 951 మార్కులు సీనియర్ ఇంటర్ సిఇసిలో ఏ.సాయి మనోజ్ఞ 942 మార్కులు సాధించినట్లు తెలి పారు. జూనియర్ ఇంటర్ ఎమ్‌పీసీలో 470 మార్కులకు ఎన్‌కే.సమీరా 650 మార్కులు, అబ్దుల్ సమీరా 445 మార్కులు, ఎమ్ఇసీలో 500 మార్కులకు బీ.శివదీక్షిత 484 మార్కులు, ఇ.సాయిసౌమ్య 482, జూనియర్ ఇంటర్ సిఇసిలో జి.భాగ్యలక్ష్మి 482 మార్కులు, ఎస్. కావ్య 448 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కన పర్చి నట్లు కళాశాల డైరెక్టర్ సాంబి రెడ్డి తెలిపారు. సీనియర్ ఇం టర్ ఎమ్‌పిసిలో ఇంగ్లీషు, సం స్కృతం, ఎమ్ఇసిలో ఎకనా మిక్స్, కామర్స్ సీనియర్ సిఇసి లో ఇంగ్లీషు, సం స్కృతంలో 100శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు తెలిపారు. లెక్కల్‌లో 75కి 75 మార్కులు 12 మంది సాధించగా, ఫిజిక్స్‌లో, కెమిస్ట్రీలో ముగ్గురికి 60కి 60మార్కులు సాధించినట్లు తెలిపారు. కామర్స్ లో 99 మార్కులు 18 మందికి, ఎకనామిక్స్‌లో 99 మార్కులు 8 మందికి వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ తెలి పారు. అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులు, కష్ట పడి అంకిత భావంతో పనిచేసిన అధ్యాపక సిబ్బంది, కళా శాల ఇన్‌చార్జిలు విజయలక్ష్మి, శ్యామల, పుష్పలత లను కళాశాల యాజమాన్యం అభినందించింది. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రంలోనే త్రివేణి విద్యా సంస్థలను దుక్చూచిగా నిలపాలని పలువురు అభినందనలు తెలిపారు.

## మండలం ఫస్ట్ ర్యాంకు సాధించిన ఐశ్వర్య

విశాలాంధ్ర - దుర్గి : ప్రకటించిన ఇంట ర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో దుర్గి ఎపి మోడ ల్ స్కూల్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవ త్సరం బైపిసి ఫలితాలలో దుర్గికి చెందిన యెల బోయిన ఐశ్వర్య 972 మార్కులు సాధించి మండల ఫస్ట్ లో నిలిచిందని ప్రిన్సిపాల్ పి.బాలస్వామి తెలిపారు. ద్వితీయ సంవత్స రం యంపిసి బి.లిఖిత్ 967, యన్ గంగోత్రి 959, ప్రథమ సంవత్సరం యంపిసి వి.సంజ య్‌కుమార్ 447, జి.సౌజన్య 442, బైపిసి కె.లీలా అవినాష్ 425, సిహెచ్ కోటేశ్వరి 412,సిఇసి యం.నికిత 408, షేక్ బాజి 367 సాధించారని వెల్లడిం చారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో హాజరైన వారు 53 మంది కి అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు సాధించారని వెల్లడించారు.

## నేడు 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం'

### - ముఖ్య అతిథులుగా భాష్యం రామకృష్ణ, ఈదా సాంబిరెడ్డి



విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గుంటూరు మహాత్మ గాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్డు గోరంట్ల వైఎస్సార్ సర్కిల్, భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక ఉన్న 'శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక హాస్పిటల్ నందు ఈ నెల 13 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం' జరగనుందని ఆయుర్వేద అండ్ కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, ఈఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ఈదా సాంబిరెడ్డి, యోగా టీచర్ బైసు మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. కీళ్ళ నొప్పులు, నడుము నొప్పి, సోరియాసిస్, గ్యాస్ ట్రబుల్, మలబద్ధకం, సెక్స్ సమస్యలు తదితర వ్యాధులతో ఇబ్బంది పడుతన్న వారికి పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే నాడి, షుగర్ పరీక్షలు కూడా ఉచితంగా చూడబడునని డాక్టర్ వేంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## నారాయణదే తొలి అడుగు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ : ఇంటర్ పరీక్షా ఫలితాలలో నారాయణ జూనియర్ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని నారాయణ సంస్థల డీజీఎం శ్రీనివాసులురెడ్డి, కోర్ డీన్ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ తార్నాక చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నారాయణ జోనల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని విజేతలను పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. అకుంఠిత దీక్ష, పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ, విద్యాబోధనపై శ్రద్ధ సమయపాలనలు పాటించుట వలన వరుసగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470కి గానూ 466 షేక్ కరిష్మా, ఎండీ ఖయ్యూం, కేవీ కార్తీక్, 465 పైన 16 మంది, 464 పైన 42 మంది, 463పైన 82 మంది, 462 పైన 111 మంది, 461 పైన 138 మంది, 460 పైన 154 మంది, బైపీసీ విభాగంలో 440కి గాను 435 సీహెచ్ మహాలక్ష్మి, ఎస్ తహసీన్, పి.సైమా, 434 పైన 4గురు, 433 పైన 6గురు, 432 పైన 9 మంది, 431 పైన 12 మంది, 430 పైన 16 మంది, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో 1000 మార్కులకు గాను 990 ఒక్కరికి, 989 పైన 4గురు, 988పైన 5గురు, 987 పైన 12 మంది, 986 పైన 17 మంది, 985 పైన 30 మంది, 980 పైన 91 మంది టాప్ మార్కులు సాధించారని డీన్లు వల్లభరావు, కోటేశ్వరరావు, మురళి, సుభానీ, ఏజీయంలు హనుమంతరావు, రాజు, రామకృష్ణ, రామారావు, అపర్ణలు తెలియజేశారు. ఈ అద్భుతమైన ఫలితాలు సాధించుటలో మా పిల్లల కృషితో పాటు, ఎటువంటి మానసిక ఒత్తిడి లేకుండా క్రమశిక్షణ నేర్పి విద్యాబోధన చేసిన అధ్యాపకుల, ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్ల, కృషి సలహాలు ఎంతో దోహదపడ్డాయని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంగా తెలిపారని ఆయా బ్రాంచీల ప్రిన్సిపాల్స్ వేద, రమాదేవి, సిహెచ్ శ్రీనివాస్, రవికాంత్, సురేష్, శ్రీనివాస్, జానీ, బాలకృష్ణ, పవన్, నారాయణరెడ్డి, భాషా తదితరులు తెలియజేశారు.

## విజయక్రాంతి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - చల్లపల్లి : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజయ క్రాంతి విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ఫస్టియర్ ఫలితాల్లో తుటారం సాత్విక, మత్తి ఓజస్విత, సుదాని పుర్విత‌లు 470 మార్కులకు 464 మార్కులు సాధించగా, ముద్దినేని చార్వి, మత్తి మౌనికలు 463 మార్కులు, ఉరిమి జాహ్నవి 461, గొరిపర్తి ప్రణతి 460, సీనియర్ ఇంటర్ లో అవనిగడ్డ లావణ్యశ్రీ 988 మార్కులు, గూడవల్లి దివ్య 981, బోలెం మానస(సీఈసీ) 964 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలను కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరాంప్రసాదు అభినందించారు.

## ఐక్యూ జెడ్10 సిరీస్ లాంచ్

విశాలాంధ్ర - విజయవాడ : హై-పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ, ఐక్యూ జెడ్10, ఐక్యూ జెడ్10ఎక్స్‌తో సహ భారతదేశంలో తన తాజా జెడ్10 సిరీస్ ను విడుదల చేయడం ద్వారా పరిశ్రమ బెంచ్ మార్క్ లను మరోసారి సెట్ చేస్తుంది. అత్యాధునిక పనితీరు, అద్భుతమైన ఆవిష్కరణను అందించడానికి రూపొందింది. శక్తివంతమైన కనెక్టివిటీ, ఇమ్మర్సివ్ ఎంటర్ టైన్ మెంట్‌తో కళాశాల విద్యార్థుల కోసం ఐక్యూ జెడ్10 సిరీస్ రూపొందింది. ఐక్యూ జెడ్10 ధర 8జీబీ128జీబీకి రూ.21,999, 8జీబీ256జీబీకి రూ.23,999, 12జీబీ256 జీబీకి రూ.25,999, ఏప్రిల్ 16, మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు ఆకర్షణీయమైన స్టెల్లార్ బ్లాక్, గ్లేసియర్ సిల్వర్ కలర్ వేరియంట్లలో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. ఐక్యూ జెడ్10ఎక్స్ 5జీ 6జీబీ128జీబీ వేరియంట్ ధర రూ.13,499, 8జీబీ128జీబీ వేరియంట్ ధర రూ.14,999, 8జీబీ256 జీబీ వేరియంట్ ధర రూ.16,499 ఏప్రిల్ 22 మధ్యాహ్నం 12 గంటల నుంచి టైటానియం, అల్ట్రామెరైన్ కలర్ వేరియంట్లలో లభించనుంది.

## వర్ల్‌పూల్ నుంచి భారతదేశపు అత్యంత వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్లు

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్ ) : గృహోపకరణాలలో అగ్రగామి వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా, భారతదేశపు వేగవంతమైన కన్వర్టిబుల్ రిఫ్రిజిరేటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రకటించింది. వర్ల్‌పూల్ ఇంటెలిఫ్రెష్ ప్రో శ్రేణి టాప్ మౌంట్ (ఫ్రాస్ట్-ఫ్రీ) రిఫ్రిజిరేటర్లు అదనపు ఆహారాన్ని స్టోర్ చేసుకునేందుకు తెలివైన మార్గాన్ని అందిస్తాయి. ఇది దాని ఫ్రీజర్‌ను కేవలం 10 నిమిషాల్లోనే ఫ్రిజ్‌గా మారుస్తుంది. వర్ల్‌పూల్ ఇంటెల్లిఫ్రెష్ ప్రో శ్రేణి కన్వర్టిబుల్ టాప్ మౌంట్ (ఫ్రాస్ట్-ఫ్రీ) రిఫ్రిజిరేటర్లు 235లీ నుంచి 327లీ వరకు శక్తి రేటింగ్‌తో (2 స్టార్ల నుంచి 3 స్టార్ల వరకు) అందుబాటులో ఉన్నాయి. ఇది ప్రముఖ గృహోపకరణ దుకాణాలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాల్లో కొనుగోలు చేసుకోవచ్చు. ఈ రిఫ్రిజిరేటర్లు రూ.35000 నుంచి ప్రారంభమయ్యే ధరతో, వర్ల్‌పూల్ వెబ్‌సైట్‌తో పాటు దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ రిటైలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి.

## ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర- అమరావతి: అమరావతి మండల పరిధిలోని మునుగోడు గ్రామంలో రైతు భరోసా కార్యాలయం వద్ద మునుగోడు కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కోఆపరేటివ్ సొసైటీ అంతర్జాతీయ వారోత్సవాల్లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మునుగోడు సొసైటీ సిఓ బందాపూరి సాంబశివరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ కోపరేటివ్ సొసైటీ అంతర్జాతీయ వారోత్సవాల్లో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు ఈ శిబిరంలో ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య డాక్టర్లు పబ్లిక్ హెల్త్ కేర్ డెంటల్ అత్తలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ శివరాం ఏర్పాటు ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ శిబిరంలో డాక్టర్ వల్లూరి జీవన్ డాక్టర్ అనూష డాక్టర్ శివ రత్నకుమార్ పాల్గొని 150 మందికి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అన్ని వర్గాల ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం శుభ పరిణామన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు కోపరేటివ్ సొసైటీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.